## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:348 | గురువారం జూలై 23, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## కాంగ్రెస్ ఓట్లు తొలగించేవందెకు

# బిజెపి ఎత్తులు



### కొడంగ్‌లో నన్ను దెబ్బతీయాలని కుట్రలు

**ఓట్లు పోకుండా జాగ్రత్తలు తీసుకోండి**
**సర్‌పై బూత్‌లెవల్ కార్యకర్తలతో సిఎం రేవంత్**

వికారాబాద్,జూలై22: కొడంగల్ ప్రజలు, కార్యకర్తల ఆశీర్వాదంతోనే కాంగ్రెస్‌కు రాష్ట్రానికి నాయకత్వం వహించే అవకాశం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం కొడంగల్‌లో పర్యటించిన సీఎం.. స్థానిక నాయకులు, బీఎల్‌ఏలతో సర్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'కొడంగల్‌లో నన్ను దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రస్థాయిలో దెబ్బతీయాలంటే పునాదులు దెబ్బతీయాలని చూస్తున్నారు. పేర్లు వేరైనా బీఆర్‌ఎస్, బీజేపీ రెండూ ఒక్కటే. కొడంగల్‌లో కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగించాలని చూస్తున్నారు. ఇంట్లో పొగ పెడితే రేవంత్ రెడ్డి బయటకు రాకుండా ఉంటారని కుట్రలు చేస్తున్నారు. ఎదురు నిలబడలేక దొంగదెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నారు. కొడంగల్‌లో కుట్రలు చేసేవారిని బొంద పెట్టే బాధ్యత మీపై ఉందని సిఎం అన్నారు. 119 నియోజకవర్గాలను అభివృద్ధి చేయడం కోసం రోజుకు 18 గంటలు పనిచేసినా సమయం సరిపోవడంలేదని సీఎం తెలిపారు. ఆగస్టు 3 వరకు సర్ గడువు ఉందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో మొత్తం 2,51,255 ఓట్లున్నాయని.. కానీ 1,96,626 ఓట్లు మాత్రమే సర్‌లో నమోదు చేసుకున్నారని.. మిగిలిన 54,635 నమోదు చేసుకోలేదని సీఎం తెలిపారు. మొత్తం ఓట్లలో ఇంకా 22 శాతం నమోదు జరగలేదని చెప్పారు. ఆ ఓట్లను తొలగిస్తే ప్రమాదం పొంచి ఉందన్నారు. వారందరినీ తిరిగి నమోదు చేయించాల్సిన బాధ్యత బీఎల్‌ఏలపై ఉందన్నారు. ఓటు పోగొట్టుకుంటే గుర్తింపు ఉండదని సీఎం తెలిపారు. ఓటు లేకుంటే చనిపోయిన వారితో సమానమన్నారు. కార్యకర్తగా ఇంటింటికీ వెళ్లి ఓటరు వెరిఫికేషన్ ఫారం నమోదు చేయించాలని నేతలకు సూచించారు.

పేజి 2లో ▶

## పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

### ఒక్క దాంటలో కూడా దోషులను తేల్చలేదు

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాల్సిందే
- మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ డిమాండ్



2లో

## విద్యార్థుల నిరసనలను రాజకీయాలకు వాడుకోవద్దు: నడ్డా



2లో

# కాంగ్రెస్ అగ్రనేతల అరెస్ట్‌కు నిరసన



**కొడంగ్‌లో రేవంత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**
**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సిఎం డిమాండ్**

: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ తదితరుల అరెస్ట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టింది. కొడంగల్ ర్యాలీలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను అమ్ముకుంటున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దిల్లీలో నిన్న రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును వ్యతిరేకిస్తూ కొడంగల్‌లోని అంబేడ్కర్ కూడలిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... నీట్ ప్రశ్నపత్రాలను పల్లీబఠానీల్లా కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ పార్టీలకతీతంగా దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని, పేజి 2లో ▶




## పంచదార్ల కొండపై అక్రమ మైనింగ్..

### సమగ్ర విచారణకు పవన్ ఆదేశం



- పంచదార్ల కొండ అక్రమ మైనింగ్‌పై పవన్ ఆగ్రహం
- సమగ్ర విచారణకు అధికారులకు ఆదేశాలు
- నిబంధనలు ఉల్లంఘించిన సంస్థపై కఠిన చర్యలు
- జరిమానాతో పాటు పర్యావరణ పునరుద్ధరణ బాధ్యత
- జలధారలపై NIH శాస్త్రవేత్తలతో అధ్యయనం
- పంచదార్ల కొండను 'నో మైనింగ్ జోన్'లిలిగా ప్రకటించాలని సూచన
- మైనింగ్ సంస్థ పర్యావరణ అనుమతులు రద్దు చేయాలని ఆదేశం

2లో

## 22ఏ భూముల నిబంధనలపై కొత్త జీవో:



2లో

## పనిచేస్తున్న సంస్థకే కన్నం..

### భారీ చోరీ కేసును ఛేదించిన పోలీసులు



హైదరాబాద్: బంజారాహిల్స్‌లో భారీ చోరీ కేసును టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఛేదించారు. పనిచేస్తున్న సంస్థకే కన్నం వేసి కిలోకి పైగా బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన సోదరులు సోంకాంబ్లే హరీశ్, సొంకాంబ్లే ఆకాశ్‌ను అరెస్ట్ చేసినట్లు డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు.

2లో

# సంపాదకీయం

## కాక్రోచ్ దండు కదను తొక్కిన వేళ..

'చరిత్ర గమనాన్ని మార్చడానికి గొప్ప శక్తులు అవసరం లేదు. తమ లక్ష్యంపై మొక్కవోని విశ్వాసంతో రగిలిపోతున్న దృఢ సంకల్పం గల కొద్దిమంది వ్యక్తుల సమూహం కూడా మార్పును సాధ్యం చేయగలదు 'అని మహాత్మాగాంధీ అన్నారు. భారతదేశం ఇప్పుడు ఒక అనిర్వచనీయ మార్పు దిశగా సాగుతున్నట్లు కనపడుతోంది. నీట్ ప్రశ్నపత్రాల లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ నెల రోజులుగా నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) కార్యకర్తలు సోమవారం దేశ రాజధానిలో వర్షాకాల సమావేశాల తొలి రోజు పార్లమెంటును ముట్టడించడం ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న ఒక బృహత్పరిణామం అని చెప్పక తప్పదు. నాలుగంచెల బారికేడ్లు ఏర్పాటు చేసి, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, సీఆర్పీఎఫ్, ఢిల్లీ, త్రిపుర పోలీసు బలగాలను పెద్ద ఎత్తున మోహరించినా, మెట్రో స్టేషన్లను మూసివేసినా, ఇంటర్నెట్ దిగ్బంధనం చేసినా సరే.. వేల సంఖ్యలో ఉన్న కాక్రోచ్ దండు పార్లమెంటు గేట్ల వరకు దూసుకెళ్లింది. పోలీసులు చితకబాదుతున్నా యువతీ యువకులు తెగింపు ప్రదర్శించారు. రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో గాయాలతో పడి ఉన్న యువతీ యువకులే సోమవారం నాటి దమనకాండకు ప్రత్యక్ష సాక్షులు.

ఒక దశాబ్దానికి పైగా ప్రతిపక్షాలు ఎన్ని దాడులు, విమర్శలు చేసినా చలించని మోదీ ప్రభుత్వం బొద్దింకల తిరుగుబాటు ఉదంతంతో ఆత్మరక్షణలో పడ్డట్లు స్పష్టమవుతోంది. కాక్రోచ్ పార్టీ ప్రారంభించిన ఉద్యమంలో ఎంతమంది పాల్గొన్నారు అన్నది ముఖ్యం కాదని, దాని ప్రభావం ఎంత మేరకు ఉన్నది అన్నదే ముఖ్యమని బీజేపీ ఎంపీ ఒకరు చెప్పారు. 'మా నాన్న బీజేపీలో అతి ముఖ్యమైన నాయకుడు. అయితే సంభవిస్తున్న పరిణామాలు అంత ఆరోగ్యకరంగా లేవు..' అని జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొన్న ఒక యువకుడు అన్నారు. 'రాజకీయ నాయకులు విఫలమైన చోట పిల్లలే ప్రశ్నిస్తారు..' అని ఒక విద్యార్థి అన్నారు.

నిజానికి కాక్రోచ్ జనతా పార్టీ ఒక సంస్థ కాదు. దేశ వర్తమాన చరిత్రలో దిక్కుతోచని యువతీ యువకుల సమూహమది. జంతర్ మంతర్ వద్ద ధర్నాకు వచ్చినవారు కానీ, ఊరేగింపులో పాల్గొన్నవారు కానీ ఎవరో డబ్బులిచ్చి పిలిస్తే వచ్చినవారు కాదు. వారి రాక కోసం ఎవరూ బస్సులు, రైళ్లు ఏర్పాటు చేయలేదు. కేవలం సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చే వారిని ఢిల్లీకి బయలుదేరేలా చేసింది. కేవలం నీట్ ప్రశ్న పత్రాల లీక్‌కు మాత్రమే రగిలిపోతూ వారు రాలేదు. యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా నిరుద్యోగం, చాలీచాలని జీతాలు, వ్యవస్థలో లోపాలు, రాజకీయ పార్టీల కుతంత్రాలను చూసి విసిగిపోయినవారే ఆ వచ్చిన యువతీయువకులు. జంతర్ మంతర్ ధర్నా స్థలానికి వచ్చిన వారికి ఒక లక్ష్యం అంటూ ఏమీ లేదు. 14--28 సంవత్సరాల మధ్య వయసు ఉన్న యువతను లెఫ్ట్, రైట్ అనే సిద్ధాంతాల మూసలో ఇమడ్చలేము. ఎమర్జెన్సీ వారి అనుభవంలో లేదు. ఒకప్పుడు ప్రతిపక్షాలను ఏకం చేసిన లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ గురించి వారికి తెలియదు. మండల్, కమండల్ ఉద్యమాల అనుభవం సైతం వారికి లేదు. మూడు దశాబ్దాల క్రితం జరిగిన సంఘటనల జ్ఞాపకాలు వారికి లేవు. వర్తమాన సమస్యలతో సతమతమవుతూ తాము ఏమి చేయాలో తేల్చుకోలేక, భవిష్యత్తు అగమ్యగోచరమై, రకరకాల ప్రశ్నలతో వచ్చినవారు.. వారు ఏ సంప్రదాయక సూత్రాలకూ కట్టుబడి లేరు. తామే ప్రశ్నలు వేసుకుంటూ, తామే జవాబులు ఇచ్చేందుకు గడచిన నాలుగు వారాలుగా ఈ ధర్నా వేదిక వారికి ఉపయోగపడింది. ఆ నిరసన గురించి సోషల్ మీడియాలో విశేషంగా ప్రచారమయింది. మూడు వారాలకు పైగా నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై యువత ఎంత ఆందోళన చెందిందో ప్రత్యామ్నాయ మీడియా సాధనాల్ని పరిశీలిస్తే అర్థమవుతుంది.

ప్రతిపక్షాలకు విశ్వసనీయత లేదని, అందుకే తమకు ప్రత్యామ్నాయం అంటూ ఏమీ లేదని, తాము ఏమి చేసినా చెల్లుతుందని విశ్వసించిన మోదీ సర్కార్.. కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావాన్ని తక్కువ అంచనా వేసినట్లే కనిపిస్తోంది. సాగునీటి చట్టాలపై రైతులు, పౌరసత్వ సవరణ చట్టంపై ముస్లింలు సుదీర్ఘకాలం చేసిన నిరసన ప్రదర్శనలను మోదీ ప్రభుత్వం అవలీలగా ఎదుర్కోగలిగింది. తమపై జరిగిన అత్యాచారాల్ని ప్రశ్నించిన మహిళా మల్లయోధుల ఆక్రందననూ ఆలకించలేదు. దేశంలో ఏ ఉద్యమం జరిగినా దాని విశ్వసనీయతను దెబ్బతీసేందుకు రకరకాల మార్గాలను అవలంబించింది. ఆందోళనకారులను రకరకాల పేర్లతో దుయ్యబట్టింది. ఇప్పుడు పోటెత్తిన యువత ఆందోళనను శాంతిభద్రతల సమస్యగా భావించి, దాన్ని అణచివేస్తే సరిపోతుందని మోదీ సర్కార్ భావించింది. కాక్రోచ్ పార్టీ

## కీసర డివిజన్ అధ్యక్షులు కోల బాల్రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో మొదటి కీసర డివిజన్ కార్యవర్గ సమావేశం

**కీసర డివిజన్- 1, మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**





ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ , రాష్ట్ర నాయకులు పట్లోల విక్రమ్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమల్ రెడ్డి , జిల్లా కార్యదర్శి శ్రీనివాస రావు , నల్ల వెంకట్ రెడ్డీ, కొలిచేలిమి కృష్ణ,కీసర డివిజన్ ఇంచార్జ్ జగన్ గౌడ్ మరియు జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులకు ముఖ్య నాయకుల సమక్షంలో సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

## కాంగ్రెస్ ఓట్లు తొలగించేవందెకు

# బిజెపి ఎత్తులు

మొదటిపేజీ తరువాయి

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఓట్లు తొలగించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటై కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీయాలని గూడుపుఠాణి చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల వివరాలు ఎన్నికల అధికారులకు అందించాల్సిన బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్లపైనే ఉందన్నారు. ఈనెల 30లోగా నూటికి నూరు శాతం కొడంగల్ నియోజకవర్గంలో ప్రక్షాళన పూర్తి కావాలని తెలిపారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటు కోల్పోవడానికి వీల్లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## 22ఏ భూముల నిబంధనలపై కొత్త జీవో:

మొదటిపేజీ తరువాయి

అమరావతి: నిషేధిత జాబితా (22ఏ) నుంచి భూములను తొలగించే నిబంధనలను సరళీకృతం చేస్తూ నేడు కొత్త జీవో తీసుకొస్తున్నామని ఏపీ రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఆ జాబితాలో భూములు నమోదు చేసే నిబంధనలను కఠినతరం చేసినట్లు చెప్పారు. ఇకపై 22ఏ నిర్వహణ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ పరిధిలో ఉంటుందని చెప్పారు. గ్రామ కంఠం, పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చకూడదన్నారు. వ్యవసాయ భూములకు వెబ్‌ల్యాండ్ 2.0 ప్రామాణికంగా ఉంటుందని.. ఏవిధమైన మాన్యువల్ ఎంట్రీలు ఉండవని స్పష్టం చేశారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనగాని మాట్లాడారు. “18.06.1954 కంటే ముందు అసైన్ చేసిన అన్ని భూములు నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగిస్తున్నాం. కొత్త ఉత్తర్వులు జారీ అయిన 90రోజులలోపు సాఫ్ట్‌వేర్‌లో మార్పులను ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ (ఐజీఆర్ఎస్), సీసీఎల్ఏ (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) పూర్తిచేయాలి. తన భూమి ప్రభుత్వ భూమి కాదని నిరూపించుకోవాల్సిన బాధ్యత పౌరులు, భూ యజమానులపై ఉండదు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది. ఏ కారణంగానైనా భూ యజమాని హక్కులకు భంగం కలిగితే దానికి సంబంధిత అధికారినే బాధ్యుడిగా భావించి తదుపరి చర్యలు తీసుకుంటాం. 22ఏ జాబితాలో పెట్టాలని ప్రతిపాదించిన ప్రతి ఫైల్‌కు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు తెలుసుకునేందుకు వీలుగా పబ్లిక్ ఇన్‌క్లూజన్ రిజిస్టర్‌ను ఐజీఆర్ఎస్ నిర్వహిస్తుంది. ఏదైనా భూమి అన్యాక్రాంతం కాబోతోందనే సమాచారంతో ఎమర్జెన్సీగా 22ఏ జాబితాలో పెట్టాలంటే 60 రోజుల్లోపే ఆ ప్రక్రియను పూర్తిచేయాలి. ఆలోపు సంబంధిత పౌరుడికి 30 రోజుల గడువుతో నోటీసు ఇవ్వాలి. 60 రోజుల్లో ఎమర్జెన్సీ కేటగిరీ కింద 22ఏ జాబితాలో చేర్చకపోతే ఆ భూమి పట్టా భూమిగానే ఉంటుంది” అని అనగాని సత్యప్రసాద్ వివరించారు.

## కాంగ్రెస్ అగ్రనేతల అరెస్ట్‌కు నిరసన

మొదటిపేజీ తరువాయి




ప్రజా ఆందోళనలు పరిగణనలోకి తీసుకుని ధర్మేంద్ర ప్రదాన్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రాలు అమ్ముకున్న వారిని అరెస్టు చేసి జైల్లో పెట్టాలన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ధర్మేందప్రదాన్ చెలగాటం ఆడారు. ఆయన రాజీనామా చేయాలని దిల్లీలో యువత ఆందోళన చేపట్టింది. పార్లమెంటరీ వ్యవస్థలో ప్రజా సమస్యల్ని ప్రస్తావించడం ప్రజాప్రతినిధుల బాధ్యత. 20వ తేదీ నుంచి ప్రారంభమైన పార్లమెంట్ ఉభయసభల్లో.. ప్రశ్నపత్రాల లీకేజీ అంశంపై చర్చించాలని కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి అడిగినా ప్రభుత్వం అనుమతించడం లేదు. లోక్‌సభ స్పీకర్ అంగీకరించడం లేదు. ప్రజాస్వామ్యానికి ఇది దురదృష్టకరమైన పరిస్థితి. దిల్లీ పోలీసులు రాహుల్‌గాంధీని కొడితే ఆయన ముక్కులో నుంచి రక్తం కారింది. ఈ దేశం కోసం రక్తం చిందించడంలో రాహుల్ గాంధీ మొదటివారు కాదు.. చివరివారూ కాదు. ఆనాడు మహాత్మాగాంధీ తెల్లదొరలతో కొట్లాడి దేశానికి స్వాతంత్య్రం తెచ్చారు. గాంధీజీని పొట్టన పెట్టుకున్న గాడ్సే వారసులు మీరు అంటూ భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు.అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడికి ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు. ఆడపిల్లలపై దాడి చేశారని.. విద్యార్థుల తలలు పగలగొట్టారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించడంలేదని, వారిని ఎక్కడికైనా తీసుకెళ్లారా? లేక కిడ్నాప్ చేశారో తెలియదన్నారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ.. ప్రధాని ఇంటి ముందు నిరసన చేపట్టారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కు అని చెప్పుకొచ్చారు. పేపర్ లీక్‌పై పార్లమెంటులో చర్చ జరగకుండా అడ్డుకున్నారని.. రాహుల్ గాంధీపై పాశవిక దాడితో ఆయన రక్తం నేలకు చిందిందన్నారు. దేశం కోసం రక్తం చిందించడం గాంధీ కుటుంబానికి కొత్త కాదని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్నా సోనియా గాంధీ ప్రధాని పదవి తీసుకోలేదని.. మంత్రి పదవి కూడా చేపట్టలేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా ఖర్గేను నియమించారు తప్ప పదవులు తీసుకోలేదని చెప్పుకొచ్చారు. 2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడి విద్యార్థుల ప్రాణాలు బలిగొందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పప్పులు ఉడకవని పేరు మార్చుకుని గ్లోబరీనా సంస్థ కేంద్రం వద్దకు వెళ్లిందని.. అప్పుడే ఆ సంస్థపై క్రిమినల్ కేసులు పెట్టి ఉంటే ఇప్పుడు ఇలా జరిగి ఉండేది కాదన్నారు. నీట్ పరీక్ష నిర్వహించడంతో దొంగతనం చేయొచ్చన్న ధైర్యం వాళ్లకు వచ్చిందని విమర్శించారు. అఃౘఇలో జరిగిన అక్రమాలు, నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌పై విద్యార్థులు నిరసన తెలిపారని అన్నారు. లాఠీలు కాంగ్రెస్‌కు కొత్త కాదని.. ఆంగ్లేయులతో పోరాడి తరిమికొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. దేశాన్ని దోచుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. యువత పక్షాన నిలిచి మోదీపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అందరం కలిసి పోరాటం చేసి మోదీని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

తొలుత రేవంత్‌రెడ్డి నివాసం నుంచి కొడంగల్‌లోని అంబేద్కర్ కూడలి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో స్థానిక నేతలు భారీ ఎత్తున పాల్గొన్నారు. బిజెపికి, కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఇంజనీరింగ్ సెక్షన్ పనితీరుపై భగ్గుమన్న భక్తులు.. రథోత్సవ ఏర్పాట్లలో తీవ్ర వైఫల్యం.

మొదటిపేజీ తరువాయి

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జులై 22**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన లక్ష్మీపురంలో వేంచేసి ఉన్న సంతాన గోపాల జగన్నాథ స్వామి దేవస్థానంలో ఘనంగా జరగాల్సిన రథోత్సవ వేడుకలు అధికారుల నిర్లక్ష్యం, ఇంజనీరింగ్ సెక్షన్ వైఫల్యాల మధ్య వివాదాస్పదంగా మారుతున్నాయి. ఉత్సవాల ఏర్పాట్లలో కనిపిస్తున్న లొసుగులు, నిధుల దుర్వినియోగంపై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా పచ్చని తోరణాలతో, కళకళలాడే పందిళ్లతో అత్యంత శోభాయమానంగా జరుపుకుంటాము. కానీ, సాక్షాత్తు దేవుడి రథోత్సవంలో మాత్రం పచ్చని తాటి ఆకులు కానీ, కొబ్బరి ఆకులు కానీ ఉపయోగించకుండా, పూర్తిగా ఎండిపోయిన ఆకుల మధ్య తూతూమంత్రంగా ఏర్పాట్లు చేయడంపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దేవస్థానంలో రికార్డవుతున్న కాంట్రాక్ట్ బిల్లులను పరిశీలిస్తే సామాన్యులు భరించలేనంత భారీ మొత్తాలు కనిపిస్తున్నాయని, కానీ క్షేత్రస్థాయిలో జరిగే పనులు మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా ఉంటున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లక్ష్మీపురంలో ఏర్పాటు చేయాల్సిన గార్డెన్లు, మొక్కల పెంపకం ఏమైందంటూ ద్వారకాతిరుమల గ్రామస్తులందరూ ప్రశ్నిస్తున్నారు. లక్షల్లో నిధులు ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నా, అక్కడ మొక్కలు కానరాకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. దేవాలయంలో ఏ వేడుక జరిగినా విద్యుత్ దీపాల అలంకరణ పనులన్నీ ఒకే వ్యక్తి చేతుల్లో ఉండటం వెనుక అధికారుల అండదండలు ఉన్నాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలోనూ ఇదే వ్యక్తిపై లైటింగ్ ఏర్పాట్ల విషయంలో పలుమార్లు ఆరోపణలు వచ్చినా, ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఇప్పటికైనా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, రథోత్సవ ఏర్పాట్లలో జరుగుతున్న లోపాలను సరిదిద్దాలని, ఇంజనీరింగ్ సెక్షన్ తీరుపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

మొదటిపేజీ తరువాయి

గత 10 ఏళ్లల్లో 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయని కాంగ్రెస్ నేత, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక్క కేసులో కూడా దోషులు ఎవరో తేలలేదని అన్నారు. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై ఉద్యమిస్తున్న యువతకు మద్దతుగా రాహెల్ గాంధీ బుధవారం ఏర్పాటు చేసిన పత్రికాసమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ మొత్తం రిగ్గింగ్ బారిన పడిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పనితీరు అసమర్థంగా, అవినీతిమయంగా ఉందని ఆరోపించారు. ఆయన రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆయన రాజీనామాకు విద్యార్థులు పట్టుబడుతున్నారని, ఇది సరైన డిమాండేనని వ్యాఖ్యానించారు. ఈ దుస్థితికి ప్రతిబింబంగా మారిన ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. గత పదేళ్లల్లో సుమారు 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయి. అంటే.. సగటున వారానికి ఒక పేపర్ లీక్ జరిగింది. కోట్ల మంది విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడింది. కానీ ఒక్క కేసులో కూడా దోషులెవరో తేలలేదు. ఇలా ఎందుకు జరిగిందని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఒకప్పుడు దేశానికి సంపదగా ఉన్న విద్యారంగం ఎన్డీయే పాలనలో ధ్వంసమైందని రాహుల్ గాంధీ ఆరోపించారు. పేద, మధ్యతరగతి వర్గాలకు విద్య భారంగా మారిందని చెప్పారు. కోచింగ్‌పై నీట్ అభ్యర్థుల వార్షిక ఖర్చు రూ.1.32 లక్షల కోట్లని అన్నారు. ఇది విద్యారంగం వార్షిక బ్జడెట్ రూ.1.42 లక్షల కోట్లకు దాదాపు సమానమని వ్యాఖ్యానించారు. సంపన్నుల కోసమే ఉద్దేశించిన ఈ వ్యవస్థలో పేదలకు స్థానం లేదని అన్నారు. సోమవారం నిరసనల సందర్భంగా విద్యార్థులపై లాఠీ చార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందేనని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థుల విషయంలో ఏం జరుగుతోంది. పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని యువత కోరుతోంది. కానీ, ఈ ప్రభుత్వం శాంతియుతంగా నిరసనలు చేస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయించింది. మధ్యతరగతి కుటుంబాలకు చదువు ఆర్థిక భారంగా మారింది. విద్యపై రూ.1.4లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు కేంద్రం చెబుతోంది. కానీ, గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా 152 పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయి. దీని వల్ల 7.50కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులు ఎంత బాధపడుతున్నా.. ఈ ప్రభుత్వం లెక్కచేయట్లేదు. ఈ పేపర్ లీకేజీ ఘటనల్లో ఇప్పటివరకు శిక్షపడిన నేరస్థుల సంఖ్య సున్నా అని రాహుల్ విమర్శించారు. దేశ యువతకు ఉద్యోగాలు లేవు. విద్యార్థుల ఆశలు, ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నాశనం చేస్తోంది. మన దేశంలో చైనా వస్తువుల సంఖ్య పెరిగింది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. బ్యాంకులను బడా వ్యాపారులు లూటీ చేస్తున్నారు. ఏఐ వల్ల కార్పొరేట్ రంగంలో ఉద్యోగాలు పోతున్నాయి. కేంద్రం విధానాల వల్ల పేదలు, విద్యార్థులు నష్టపోతున్నారు. విద్యార్థులంటే మనకు శత్రువులు కాదు. ఈ దేశ భవిష్యత్తు అన్న విషయం కేంద్రం గుర్తుంచుకోవాలని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారు. లీకేజీకి బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేయాలని యువత డిమాండ్ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి జవాబుదారీతనాన్ని యువత కోరుకుంటోంది. ఆందోళన చేస్తోన్న యువతపై దాడి చేసిన వారికి శిక్ష పడాలని కోరుతోంది. ఇక, ఈ వైఫల్యాలకు గానూ ప్రధాని క్షమాపణలు చెప్పాలని వారు కోరుతున్నారు. విద్యార్థుల డిమాండ్లకు మేం పూర్తి మద్దతు ప్రకటించాం అని రాహుల్ వెల్లడించారు. విద్యార్థుల ఆందోళనను మేం రాజకీయాలకు వాడుకోవట్లేదు. ప్రతిపక్ష నేతగా ప్రజల గళం వినిపించడం నా బాధ్యత. దీనిపై పార్లమెంట్‌లో మాట్లాడేందుకు కేంద్రం అవకాశం ఇవ్వట్లేదు. అందుకే విద్యార్థులకు మద్దతుగా వీధుల్లోకి వచ్చాం. నిన్న నిరసనల్లో నా పట్ల జరిగిన దానికి బాధపడటం లేదు. విద్యార్థులకు జరుగుతోన్న నష్టం విషయంలోనే బాధగా ఉంది. పరీక్షల విధానంలో మార్పులు రావాలి. ప్రజల కోసం ఎన్ని దెబ్బలు తినేందుకైనా నేను సిద్ధం అని కాంగ్రెస్ ఎంపీ తెలిపారు

## విద్యార్థుల నిరసనలను రాజకీయాలకు వాడుకోవద్దు: నడ్డా

మొదటిపేజీ తరువాయి

నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రాజకీయం చేస్తున్నారని కేంద్ర మంత్రి జేపీ నడ్డా ఆరోపించారు. నిందారోపణలకు దిగకుండా.. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు పార్లమెంటులో ఈ విషయంపై విస్తృత చర్చకు విపక్షాలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. భాజపా కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన నడ్డా.. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. గతంలో యూపీఏ హయాంలోనూ పేపర్లు లీక్ అయ్యాయని.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నాయని అన్నారు.

అంతకుముందు.. దేశంలో విద్యావ్యవస్థను కేంద్ర ప్రభుత్వం నాశనం చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. గత పదేళ్లలో 152 పరీక్షల ప్రశ్నపత్రాలు లీకయ్యాయని అన్నారు. కోట్లాది మంది విద్యార్థులు బాధపడుతున్నా.. ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు ఎవరిపైనా చర్యలు తీసుకోలేదన్నారు.

## పంచదార్ల కొండపై అక్రమ మైనింగ్..

మొదటిపేజీ తరువాయి

అమరావతి: అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని పంచదార్ల కొండ రెవెన్యూ భూముల్లో అక్రమ మైనింగ్‌పై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ విచారణకు ఆదేశించారు. ఈ వ్యవహారంపై అనకాపల్లి జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఆయన మాట్లాడారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఇచ్చిన ప్రాథమిక నివేదికను పరిశీలించి.. తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. మైనింగ్ అనుమతులు పొందిన సంస్థ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినట్టు ప్రాథమిక ఆధారాలు ఉన్నందున జరిమానా విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ స్పష్టం చేశారు.

పంచదార్ల కొండ దిగువన ఉన్న శ్రీఉమా ధర్మలింగేశ్వర స్వామి వారి ఆలయం, సహజ జలధారల ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంరక్షణ చర్యలు చేపట్టాలని పవన్ సూచించారు. జలధారల రంగు మార్పుపై జాతీయ జలవిజ్ఞాన సంస్థ (చీ×ఎ) శాస్త్రవేత్తలను ఆహ్వానించాలన్నారు. జలధారల మూలాలను పరిశీలించి, సహజ ప్రవాహ సంరక్షణకు సంబంధించిన శాస్త్రీయ నివేదికలు తీసుకోవాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థపై జరిమానాతోపాటు పర్యావరణ పునరుద్ధరణ బాధ్యత కూడా వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచదార్ల కొండ పరిసరాలను నో మైనింగ్ జోన్‌గా ప్రకటించాలని రెవెన్యూ, మైనింగ్ శాఖలకు పవన్ సూచించారు. ఆ మైనింగ్ సంస్థకు ఇచ్చిన పర్యావరణ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించారు.

## పనిచేస్తున్న సంస్థకే కన్నం.. భారీ చోరీ కేసును ఛేదించిన పోలీసులు




మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు వివరాలను ఆయన వెల్లడించారు. “ఓ జ్యువెలరీ సంస్థలో హరీశ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నాడు. కంపెనీ లాకర్‌లో ఉన్న బంగారు ఆభరణాలపై నిందితుడు ముందే నిఘా పెట్టాడు. ఈనెల 16న చోరీకి యత్నించి విఫలమయ్యాడు. 17న విద్యుత్ సరఫరా నిలిపివేసి బాత్రూమ్ గ్రిల్స్ తొలగించి లోపలికి ప్రవేశించాడు. లాకర్‌లోని బంగారు ఆభరణాలను అపహరించాడు. దొంగిలించిన బంగారాన్ని సోదరుడు ఆకాశ్ వద్ద దాచిపెట్టాడు. నిందితులను అరెస్ట్ చేసి కిలోకు పైగా (1,028 గ్రాములు) బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నాం” అని డీసీపీ తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 22, 2026:**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సి.ఐ. రవీందర్ తో కలిసి సందర్శించి భద్రతా చర్యలలో భాగంగా సి.సి. కెమెరాల ఏర్పాటు, భోజనశాల, వంటశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల భద్రత దృష్ట్యా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ బి.పి.సి. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యా బోధన నాణ్యత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, వర్షాకాలం దృష్ట్యా



విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ సంతోష్ కుమార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించారు. ప్రజల నుండి సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రక్రియ వేగవంతానికి బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత సహకారం తీసుకోవాలని తెలిపారు. భూభారతి, సాదా బైనమా, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.
మందమర్రి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ సతీష్ కుమార్, బెల్లంపల్లి



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ, భూభారతి, సాదా బైనమా, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి భూభారతి, సాదా బైనమా, రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి సబ్ కలెక్టర్, కాసిపేట మండల తహసిల్దార్ సునీల్, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ తో కలిసి కాసిపేట ప్రాంతంలో సింగరేణి నూతన ఓపెన్ కాస్ట్ కొరకు స్థల పరిశీలన చేశారు. తాండూర్ మండల తహసిల్దార్ జ్యోత్స్న, సింగరేణి సంస్థ గోలేటి ఏరియా జనరల్ మేనేజర్ లతో కలిసి తాండూర్ ప్రాంతంలో స్థల పరిశీలన చేశారు.
ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో బీజేపీ మహాధర్నా.. బీజేపీ శ్రేణుల అరెస్ట్

**ఎల్కతుర్తి జూలై 22(జనసముద్రం**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ప్రయత్నించిందని ఆరోపిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మహాధర్నా నిర్వహించారు. అనంతరం నిరసన వ్యక్తం చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అనంతరం బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించే ప్రయత్నం చేయడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమన్నారు. ప్రజల మద్దతు కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతులను విస్మరించి రాజకీయ లబ్ధి కోసం అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. దేశ భద్రత, అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రధానమంత్రిపై వ్యక్తిగత దాడులు చేయడం, ఆయన నివాసాన్ని ముట్టడించే ప్రయత్నం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా



సమస్యలపై పోరాడకుండా రాజకీయ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. విద్యార్థుల ముసుగులో ఇటువంటి చర్యలు సరికావని, ప్రజలు కాంగ్రెస్ వైఖరిని గమనిస్తున్నారని అన్నారు. మహాధర్నాలో పాల్గొన్న బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృధ్విరాజ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నునవత్ మోహన్ నాయక్, రాష్ట్ర నాయకులు లక్కిరెడ్డి తిరుమల, తోట స్వరూప, కుంట స్వప్న, జనగామ వేణుగోపాల్ రావు, వివిధ మండలాల అధ్యక్షులు బుక్యా సంపత్ నాయక్, రామంచ మహేందర్ రెడ్డి, జాలిగం రమేష్, పోలోజు సంతోష్, దంచానాల శ్రీనివాస్, మంతుర్తి శ్రీకాంత్, శ్రీరామోజు శ్రీనివాస్, ఎల్కతుర్తి ప్రధాన కార్యదర్శులు అల్లి కుమార్, చిరురాల వెంకటేష్, కార్యదర్శి మాటూరి విద్యాసాగర్, సీనియర్ నాయకులు జనగాని కిష్టయ్య, ఆడెపు శ్రీవర్ధన్, శమ్ సింగ్‌తో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గమనిక: ఈ వార్తలోని కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమిపై చేసిన ఆరోపణలు కార్యక్రమంలో బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యల ఆధారంగా పేర్కొనబడ్డాయి.

# రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్యంపై దాడి

**•కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ బుధవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం లతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు పోలీసులతో



ప్రతిఘటించడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్య విలువలపై దాడి అని విమర్శించారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంతో ఆందోళన కార్యక్రమం ముగిసింది.
కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి శంకర్ కొండ సర్పంచ్ రాములు
కో ఆప్షన్ అబ్దుల్ ఖాదర్. మాజీ ఎంపీపీ అనిత విజయ్. ఒగ్గు మహేష్ సీనియర్ నాయకుడు ఖాదర్ ఖాద్రి. కాల మల్లయ్య
రాగ్య. షర్పుదిన్. శ్రీపాల్. ఎంగల్ ప్రసాద్. అలీమ్. సూదిని కొండల్ రెడ్డి. వార్డ్ నెంబర్ జగన్ .రాజు. కండి సాయి .యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్. ఫరీద్ గౌస్. కృష్ణ యాదవ్ .సురేష్ నాయక్. అంజత్ .నాజర్. శీను నాయక్. శ్రీధర్ నాయక్. రైమ్. కృష్ణ
కుమార్ గౌడ్. రఫీ .శివ గోపాల్. మల్లె .రఫీ. పత్య. మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి బస్టాండ్ కూడలిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**•ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మహేందర్ ఆధ్వర్యంలో**

**ఎల్కతుర్తి, జూలై 22(జనసముద్రం)**



మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద నాయకులు కేక్ కట్ చేసి వినోద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన నాయకుడు బోయినపల్లి వినోద్ కుమార్ అని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి మండల ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మాజీ మండల అధ్యక్షులు యేల్తురి స్వామి, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్, మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్, మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్, వొడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, సర్పంచ్ మాట్ల లింగయ్యతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు మేరీ భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చెరువు దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలి ఎమ్మెల్యే శ్రీమాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 22**



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లి లోని నల్లచెరువును పరిశీలించారు ప్రధానంగా . చెరువు వద్ద ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు.. టాయిలెట్స్ ,మంచినీరు అలాగే ఇండోర్ స్టేడియం, యోగ కేంద్రం, నిర్మాణానికి సంబంధించి చర్యలు తీసుకోవాలని హైడ్రాధికారులకు సూచించారు ..లేని ఎడల తన నిధుల మంజూరు చేసి ప్రజలకు అందిస్తామని అన్నారు.. గత కేసిఆర్ ప్రభుత్వంలో నల్లచెరువు అభివృద్ధికి పూనుకున్నామని అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైడ్రా ఆ పనులు కొనసాగించిందని గుర్తు చేశారు ..దీనిలో భాగంగానే పెండింగ్లో ఉన్న టాయిలెట్స్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పనకు సత్వరమే చర్యలు తీసుకునేజూ విధంగా అధికారులకు సూచించామని ఆయన తెలిపారు.. అలాగే ఈ మొత్తం నల్లచెరువు మెయింటినెన్స్ సంబంధించి జిహెచ్ఎంసి అధికారులకు బదిలీ చేసే విధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావు జనరల్ సెక్రటరీ ప్రభాకర్, సీనియర్ నాయకులు తులసీరావు ..కాలనీ అసోసియేషన్ సభ్యులు, హైడ్రాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనామా, భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి,





**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 22, 2026: మంచిర్యాల**
జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాదాబైనామా, భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి . రాములు, మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్, కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనామా, భూ భారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకొని పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయి విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం చెన్నూర్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. రీ-సర్వే పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని, పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. రీ-సర్వే కార్యక్రమానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని, సంబంధిత అధికారులు రైతుల సమన్వయంతో కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మండల తహసిల్దార్ మల్లిఖార్జున్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం రామాలయంలో సాంప్రదాయ విరుద్ధంగా నియమితులైన ఆస్థాన పురోహితుని తొలగించండి.

**•గతసాంప్రదాయాల ప్రకారం అర్హతలు గల వైదిక బ్రాహ్మణుని ఆస్థాన పురోహితునిగా నియమించండి.**

**•భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారి మౌన నిరసన.**

**జన సముద్రం న్యూస్ జూలై 22 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**



భద్రాచలం దివ్య క్షేత్రం రామాలయం లోవందల సంవత్సరాలుగా వైదిక బ్రాహ్మణ సమా జానకి చెందిన వారే ఆస్థాన పురోహితునిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈమధ్య భద్రాచలం రామాలయంలో జరిగిన మతపరమైన పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేశారు. ఆస్థాన పురోహితుని ఎంపికలో గత సాంప్రదాయాలకు విరుద్ధంగా పురోహిత అర్హతలు లేనివైదిక బ్రాహ్మణ సమాజేతర అభ్యర్థిని ఎంపిక చేయడం ఆలయ సాంప్రదాయాలను మంట కలపటమే అవుతుందని, ఈ సంఘటనతో వైదిక బ్రాహ్మణ సమాజానికి చెందిన లక్షలాదిమంది తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారునిరసనను తెలిపారు. వందల సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఆలయ సాంప్రదాయాలను గౌరవించి వైదిక బ్రాహ్మణ అభ్యర్థిని ఆస్థాన పురోహితునిగా నియమించి ఆలయ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని పురోహితులు కోరారు.
పుణ్య గోదావరి స్నాన ఘట్టాల వద్ద జరిగిన ఈకార్యక్రమంలో పురోహిత సంఘం అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్, ఇంగువ రామకృష్ణ శాస్త్రి,కోవూరు.సుందర రామశాస్త్రి, కంజర్ల. విజయ్ కుమార్ ఆచార్య, ఆర్.వీరభద్ర శర్మ, చిట్టి చంద్రశేఖర్, ఎస్ ఎల్ ఎన్ శర్మ, ఆర్.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించాలి

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి జులై 22**
రాజన్న సిరిసిల్ల జిల్లా డీఎంహెచ్ఓ గారికి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు క్లినిక్‌లు డయాగ్నస్టిక్ సెంటర్లు ల్యాబ్‌లునర్సింగ్ హోమ్‌లు తదితర వైద్య సంస్థలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది
చెల్లుబాటు అయ్యే అనుమతులు రిజిస్ట్రేషన్లు అర్హత కలిగిన వైద్య సిబ్బంది పరిశుభ్రత రోగుల భద్రత బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ అత్యవసర వైద్య సదుపాయాలు అగ్నిమాపక భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరాను
నిబంధనలు ఉల్లంఘిస్తూ లేదా అనుమతులు లేకుండా నడుస్తున్న ఆసుపత్రులపై లైసెన్స్ రద్దు మూసివేతతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ గారిని కోరడం జరిగింది
అన్నారం సాయికుమార్
రాజన్న సిరిసిల్ల జిల్లా.



## అన్యాక్రాంత దేవాదాయ భూముల పరిరక్షణపై అధికారులకు సహాయ కమిషనర్ ఆదేశాలు



**•దేవాదాయ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలకు శ్రీకారం: ఏ సి రామాల సునీత**

**హనుమకొండ జులై 22(జనసముద్రం)**
దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని డివిజన్ ఇన్‌స్పెక్టర్లు, దేవస్థానాల కార్యనిర్వహణాధికారులతో సహాయ కమిషనర్ శ్రీమతి ఆర్. సునీత ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖకు చెందిన అన్యాక్రాంత భూముల పరిరక్షణ, అర్చకులు విక్రయించిన భూముల వివరాలు, (సిసి ఎల్ఏ) లో గుర్తించిన దేవాదాయ భూములను శాఖ రికార్డుల్లో నమోదు చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. మండల ఇన్‌చార్జిలు తమ పరిధిలోని దేవాదాయ భూములపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఆయా భూముల ద్వారా రావాల్సిన లీజు బకాయిలను వసూలు చేయాలని సహాయ కమిషనర్ ఆదేశించారు. అలాగే అనధికారికంగా కౌలు సాగు చేస్తున్న వారి నుంచి కౌలు వసూలు చేయాలని, నిబంధనలు పాటించని ఆక్రమణదారులను గుర్తించి వారి పై ఎండోమెంట్స్ ట్రిబ్యునల్‌లో కేసులు దాఖలు చేయాలని అధికారులకు సూచించారు. దేవాదాయ శాఖ ఆస్తుల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఈ సందర్భంగా సహాయ కమిషనర్ శ్రీమతి ఆర్. సునీత స్పష్టం చేశారు.

# మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు బ్యాంకులు కీలకం,

•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 22, 2026:





మహిళా సంఘాల ఆర్థిక సాధికారతలో బ్యాంకులు కీలకపాత్ర పోషిస్తాయని, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతను మరింత బలోపేతం చేయడం, బ్యాంక్ లింకేజీ ప్రక్రియను వేగవంతం చేయడం, మహిళా సంఘాలకు సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులు--సెర్ప్ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెర్ప్ దే - ఎన్.ఆర్.ఎల్.ఎం. స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్ అంశంపై ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ, మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు బ్యాంకులు, సెర్ప్ అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు సకాలంలో, అవసరమైన మేరకు రుణాలు మంజూరు చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. బ్యాంక్ లింకేజ్, రుణాల మంజూరు, క్రెడిట్ లిమిట్ పునరుద్ధరణ, పెండింగ్ రుణ దరఖాస్తుల సత్వర పరిష్కారం, వార్షిక రుణ లక్ష్యాల సాధన, మహిళా సంఘాలకు నాణ్యమైన ఆర్థిక సేవలు మరింత సమర్థవంతంగా అందించే విధానాలపై సమగ్రంగా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. బ్యాంకులు--సెర్ప్ మధ్య మరింత సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్ లక్ష్యాలను విజయవంతంగా సాధించాలని, ప్రతి మహిళా సంఘానికి అవసరమైన బ్యాంకింగ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రతి బ్యాంకు తన వంతు సహకారం అందించాలని తెలిపారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యం, నీటి పారుదలపై ప్రత్యేక దృష్టి సారించాలి

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్మ మధుకర్ తో కలిసి పరిస్థితులను పరిశీలించి వర్షపు నీటి పారుదల, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలపై సమీక్షించారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మున్సిపల్ సిబ్బంది చేపట్టే చెత్త సేకరణ కార్యక్రమానికి సహకరించాలని, వర్షపు నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా చూసుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, తద్వారా దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య, మంచిర్యాల, పెద్దపల్లి, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల వివిధ ప్రభుత్వ ప్రైవేట్ బ్యాంకుల రీజనల్ మేనేజర్లు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు, బ్రాంచ్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, బ్యాంక్ లింకేజ్ విభాగ అధికారులు, మెప్మా జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 22 మెట్ పల్లి:



విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని, ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మెట్ పల్లి పట్టణం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందన్న సూచన మేరకు, టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడం, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి, రాహుల్ గాంధీ అరెస్ట్ కు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబుద్దీన్ పాషా,జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ ఎండి జాఫర్,మల్లాపూర్ మండల ఫిషర్మెన్ అధ్యక్షులు రొద్ద రాజు, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్,బైండ్ల శ్రీకాంత్, గూడసొల్లు ముత్యం రెడ్డి,పొన్నం భూమానందం,కల్లెం శ్రీను,ఎట్టేం మల్లేష్,పిట్టల వెంకటేష్,ఎండి షాహెబ్, సమీర్ సర్వార్, కోరే రాజ్ కుమార్,జునైద్, హర్షవర్ధన్,షాహిల్, ఇమ్రాన్,అబ్రార్,ఉజైర్ మరియు కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ పరిశోధన పథకంపై పార్లమెంటులో ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలు

•పరిశోధన నిధుల వినియోగం, నాణ్యత పర్యవేక్షణపై కేంద్రం వివరణ

•ఐదేళ్లలో 87 ప్రాజెక్టులకు ఆమోదం, 67 పూర్తయినట్లు వెల్లడి

నెల్లూరు, జూలై 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నీతి ఆయోగ్ రీసెర్చ్ స్కీమ్ (ఆర్ ఎస్ ఎం ఎ ) 2021' కింద కేటాయించిన నిధులు, వాటి వినియోగం, పరిశోధనల నాణ్యత ప్రమాణాల పర్యవేక్షణపై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్లమెంటులో లిఖిత పూర్వకంగా పలు ప్రశ్నలు అడిగారు. ఎంపీ అడిగిన ప్రశ్నలకు కేంద్ర ప్రణాళికా శాఖ సహాయ మంత్రి శ్రీ రావు ఇంద్రజిత్ సింగ్ బుధవారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

ఎంపీ అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ,నీతి ఆయోగ్ పరిశోధన పథకం కింద 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి 2025-26 వరకు కేటాయించిన నిధులను ప్రభుత్వం సమర్థంగా వినియోగిస్తోందని కేంద్ర మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా 2021-22లో రూ.6 కోట్లు కేటాయించగా రూ.3.42 కోట్లు, 2022-23లో రూ.6 కోట్లకు గాను రూ.3.38 కోట్లు, 2023-24లో రూ.4 కోట్లకు గాను రూ.2.55 కోట్లు, 2024-25లో రూ.4 కోట్లకు గాను రూ.3.99 కోట్లు, 2025-26లో కేటాయించిన రూ.6 కోట్లలో రూ.5.98 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు.

గడచిన ఐదేళ్లలో ఈ పథకం కింద మొత్తం 87 పరిశోధన ప్రాజెక్టులను ఆమోదించి ప్రారంభించామని, వాటిలో 67 ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తయ్యాయని కేంద్ర మంత్రి వివరించారు. ప్రస్తుతం 2026 జూలై 15 నాటికి 42 ప్రాజెక్టులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, ప్రాజెక్టు స్వభావం, విస్తృతిని బట్టి వాటి పూర్తి కాల పరిమితి సగటున 13 నుంచి 23 నెలల వరకు పడుతుందని పేర్కొన్నారు. 2021-22లో 16 ప్రాజెక్టులు ఆమోదం పొందగా 13 పూర్తయ్యాయని (సగటున 23 నెలలు), 2022-23లో 12 ప్రాజెక్టులు ఆమోదం పొందగా 12 పూర్తయ్యాయని (సగటున 17 నెలలు), 2023-24లో 14 ప్రాజెక్టులు ఆమోదం పొంది 14 పూర్తయ్యాయని (సగటున 18 నెలలు), 2024-25లో 14 ప్రాజెక్టులు ఆమోదం పొంది 16 పూర్తయ్యాయని (సగటున 19 నెలలు), 2025-26లో 31 ప్రాజెక్టులు ఆమోదం పొందగా 12 పూర్తయ్యాయని (సగటున 13 నెలలు) కేంద్ర మంత్రి వివరించారు.

ఈ పథకంలో రాష్ట్రాల వారీగా నిధుల కేటాయింపు ఉండదని, అర్హత, ప్రాధాన్యత ఆధారంగా దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, స్వతంత్ర పరిశోధకులకు పరిశోధనల బాధ్యతలను అప్పగిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ( ఏ ఎస్ సి ఐ ), సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్, నిరాడ్ ( ఎన్ ఐ ఆర్ డి పి ఆర్ ) వంటి సంస్థలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీలు, ఐఐఎంలు, ఐఎస్ఐలతో సహా మొత్తం 72 సంస్థలు, వ్యక్తిగత పరిశోధకులకు ఈ పథకం కింద ఆర్థిక సహాయం అందించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

పరిశోధనల నాణ్యత, సమయానుకూలతను పర్యవేక్షించేందుకు ప్రత్యేక యంత్రాంగం ఉందని కేంద్ర మంత్రి తెలిపారు. పరిశోధనా నివేదికల నాణ్యతను పరిశీలించిన తర్వాతే చెల్లింపులు ఉంటాయని వివరించారు. ఒకవేళ పరిశోధన నివేదికలు అంచనాలకు అనుగుణంగా లేకపోతే, ఆలస్యమైనా లేక నాణ్యతా ప్రమాణాలకు లోబడి లేకపోయినా జరిమానాలు విధించడం లేదా ఒప్పందాన్ని రద్దు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను నీతి ఆయోగ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

# దౌర్జన్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్

మొగల్తూరు జూలై 22 జనసముద్రం



మొగల్తూరు మండలం పేరుపాలెం గ్రామంలో తమకు చెందిన పొలంలో తహసిల్దార్ ఇచ్చిన స్పీకింగ్ ఆర్డర్ మేరకు పేరుపాలెం గ్రామంలో తమకు పూర్తి హక్కులు ఉన్న 50 సెంట్లు భూమిని చదును చేసుకుంటుండగా గ్రామానికి చెందిన పూతనేని సర్వన్న, పూతనేని సాయి, పూతనేని చిన్ని, పూతనేని దుర్గారావు, పూతనేని నరసింహస్వామి, పూతనేని ముత్యాలమ్మ, అనే ఐదుగురు కలిసి మాపై దౌర్జన్యంగా వచ్చి చదును చేసుకొనే పనులకు ఆటంకం కల్పించారని పేరుపాలెం గ్రామానికి చెందిన డొమ్మేటి శ్రీదేవి, డొమ్మేటి రాజేష్ లు ఆరోపించారు. బుధవారం వారు పేరుపాలెం గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. తమకి భూమిపై సర్వహక్కులు ఉన్నాయని మండల తహసిల్దార్ స్పీకింగ్ ఆర్డర్ అందజేశారని ఆర్డర్ ను పట్టుకుని 50 సెంట్లు కొబ్బరి తోటలో ప్రొక్లెనర్ సహాయంతో పిచ్చి మొక్కలు తొలగించి చదును చేసుకుంటుండగా పైన తెలుపబడిన వారు పనులకు ఆటంకపరిచి మమ్మల్ని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టారని వారు తెలిపారు. ప్రస్తుతం స్పీకింగ్ ఆర్డర్ స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ వారికి చూపించి వారి సహకారంతో తమ భూమిలో పోలీస్ సిబ్బందితో ప్రొక్లెనర్ బుధవారం కొబ్బరి తోటను చదును చేసుకునేందుకు ప్రయత్నించగా మరల పనులకు అడ్డగించి ఆటంకపరిచారని వారు పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై మొగల్తూరు పోలీసు వారికి ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. మొగల్తూరు పోలీసు వారు అన్ని హక్కులతో 50 సెంట్లు భూమిలో కొబ్బరి చెట్లు భూమిని చదును చేసుకొనుచుండగా ఆటంకపరిచిన వారిపై కఠినంగా కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుని తమకు పూర్తి న్యాయం చెయాలని కోరారు.

# రాష్ట్రంలో ఉన్నత విద్యా ప్రమాణాలకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

•విశాఖలో జరిగిన పిఏసి సమావేశంలో చైర్మన్, ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం జూలై 22 జనసముద్రం ప్రతినిధి





ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత విద్యా ప్రమాణాలను మెరుగు పరుస్తూ మౌలిక వసతుల కల్పన, పరిశోధనల అభివృద్ధిపై ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో ఉన్నత విద్య ఎడ్యుకేషన్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో బుధవారం పిఏసి సమావేశాన్ని పిఏసి చైర్మన్ ఎమ్మెల్యే అంజిబాబు అధ్యక్షతన నిర్వహించారు. చైర్మన్ అంజిబాబు మాట్లాడుతూ పిల్లలకిచ్చే ఆస్తి నాణ్యమైన విద్య అని, పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువు అని, అదీ నాణ్యతతో కూడిన విద్య మాత్రమేనని అన్నారు. ఈ ప్రభుత్వం చదువుకు ఇచ్చిన ప్రాధాన్యత మరే ప్రభుత్వమూ ఇవ్వలేదని, నాణ్యమైన విద్య అందించడానికి అనేక చర్యలు తీసుకున్నామని, మంచి చదువులతో కుటుంబాల తలరాతలు మారుతున్నాయన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, పిఏసి సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన మర్రిమడ్ల బీఎస్పీ నాయకులు

జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి జూలై 22



కోనరావుపేట మండలంలోని మర్రిమడ్ల గ్రామానికి చెందిన బీఎస్పీ నాయకులు అక్కపెల్లి అశోక్ అక్కపెల్లి అనిల్ కడకుంట్ల కమలాకర్ ధూంపేటపల్లి దశరథులు బుధవారం ఇంటి ఎమ్మెల్యే వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి చల్మెడ లక్ష్మీనరసింహారావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని నమ్మి పార్టీలో చేరామని వారు తెలిపారు పార్టీ పాటిష్టతకు తమ వంతు కృషి చేస్తామని అన్నివేళలా సేవలందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సీనియర్ నాయకులు గోపు పరశురాము రాజు ప్రభాకర్ రావు మ్యాకల శంకర్ తదితరులు ఉన్నారు.

# అన్యాక్రాంత దేవాదాయ భూముల పరిరక్షణపై అధికారులకు సహాయ కమిషనర్ ఆదేశాలు

•దేవాదాయ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలకు శ్రీకారం: ఏ సి రామల సునీత

హనుమకొండ జూలై 22(జనసముద్రం)

దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని డివిజన్ ఇన్స్పెక్టర్లు, దేవస్థానాల కార్యనిర్వాహణాధికారులతో సహాయ కమిషనర్ శ్రీమతి ఆర్. సునీత ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖకు చెందిన అన్యాక్రాంత భూముల పరిరక్షణ, అర్యకులు విక్రయించిన భూముల వివరాలు, (సిసి ఎల్‌పి) లో గుర్తించిన దేవాదాయ భూములను శాఖ రికార్డుల్లో నమోదు చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.మండల ఇన్‌ఛార్జీలు తమ పరిధిలోని దేవాదాయ భూములపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఆయా భూముల ద్వారా రావాల్సిన లీజు బకాయిలను వసూలు చేయాలని సహాయ కమిషనర్ ఆదేశించారు.అలాగే అనధికారికంగా కౌలు సాగు చేస్తున్న వారి నుంచి కౌలు వసూలు చేయాలని, నిబంధనలు పాటించని ఆక్రమణదారులను గుర్తించి వారి పై ఎండోమెంట్స్ ట్రిబ్యునల్‌లో కేసులు దాఖలు చేయాలని అధికారులకు సూచించారు.దేవాదాయ శాఖ ఆస్తుల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఈ సందర్భంగా సహాయ కమిషనర్ శ్రీమతి ఆర్. సునీత స్పష్టం చేశారు.

# ఆర్టీసీ.. ఇదేం సమయపాలన?

•ఆ గంటల తరబడి రావు.. వస్తే వరుసగా నాలుగొస్తాయి!

•జగిత్యాల--ధర్మారం రూట్‌లో ప్రయాణికుల పడిగాపులు

•ఇబ్బందుల్లో విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు

•పట్టించుకోని అధికారులు.. క్షేత్రస్థాయిలో నరకం!

జగిత్యాల జిల్లా (జనసముద్రం జూలై 22):



ఒకవైపు "ప్రజల రవాణా వ్యవస్థే మన ఆర్టీసీ" అంటూ పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తున్న అధికారులు, క్షేత్రస్థాయిలో ప్రయాణికులు పడుతున్న అవస్థలను మాత్రం పట్టించుకోవడం లేదు. జగిత్యాల--ధర్మారం ప్రధాన రూట్‌లో ఆర్టీసీ సమయపాలన పూర్తిగా గాడి తప్పడంతో నిత్యం వేలాది మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

**ఒకేసారి రావడమేంటో.. గంటల తరబడి ఆపడమేంటో!**

గతంలో ఈ రూట్‌లో ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉండేది. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. బస్సు కోసం బస్టాండ్లలో గంటల తరబడి వేచి చూసినా ఒక్క సర్వీసు కూడా కనిపించదు. తీరా వేచిచూసి విసిగిపోయిన తర్వాత.. ఒకేసారి రెండు, మూడు బస్సులు వరుసగా రేసు గుర్రాల్లా వస్తాయి. బస్సుల రాకపోకలలో కనీస సమన్వయం లేకపోవడంతో ప్రయాణికులు నుంచి తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమవుతోంది. అందరికీ అవసరంగా నష్టమే!

సమయానికి బస్సులు రాకపోవడం వల్ల అన్ని వర్గాల ప్రజలూ నానా అవస్థలు పడుతున్నారు: విద్యార్థులు ఉ ఉద్యోగులు: సమయానికి బస్సులు లేక స్కూళ్లు, కాలేజీలు, ఆఫీసులకు ఆలస్యంగా చేరుకుని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రైతులు ఉ వ్యాపారులు: సమయానికి మార్కెట్లకు, విధులకు వెళ్లలేక వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అత్యవసర బాధితులు: ఆసుపత్రులకు వెళ్లాల్సిన రోగులు, వృద్ధులు, మహిళలకు ఈ రాకపోకల ఆలస్యం శాపంగా మారింది.ప్రతిరోజూ బస్సు కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఒకేసారి రెండు, మూడు బస్సులు వచ్చినా ఏం లాభం? అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి, బస్సు వేళలను సరిచేయాలి." ఒక నిత్య ప్రయాణికుడి ఆవేదన

ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఏవి? ఇకనైనా అధికారుల్లో చలనం వస్తుందా?ఈ రూట్‌లో ప్రయాణికుల రద్దీ చాలా ఎక్కువగా ఉంటుంది. ఆర్టీసీకి భారీగా ఆదాయం తెచ్చిపెట్టే మార్గాల్లో ఇదీ ఒకటి. ప్రస్తుతం ఈ మార్గంలో ఎక్కువగా 'పల్లె వెలుగు' బస్సులు మాత్రమే నడుస్తుండటంతో, ప్రయాణ సమయం గంటల కొద్దీ పెరుగుతోందని నిత్య ప్రయాణికులు వాపోతున్నారు. వేగంగా వెళ్లేందుకు కొన్ని ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులను కూడా ఈ రూట్‌లో పునరుద్ధరిస్తే లేదా కొత్తగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నారు.అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వంతో పాటు ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. జగిత్యాల--ధర్మారం ప్రయాణ సమయం బస్సు సర్వీసులను శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరించి, నిర్దీత వ్యవధిలో నడిచేలా చర్యలు తీసుకోవాలి. అదనపు సర్వీసులతో పాటు ఎక్స్‌ప్రెస్ బస్సులను అందుబాటులోకి తెచ్చి, ప్రయాణికుల కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# తల్లికి వందనం కు 713 మంది అనర్హులు. ఎంపీడీవో మరియు దాస్.

జన సముద్రం న్యూస్ , జూలై 22,పుల్లల చెరువు,.

పుల్లల చెరువు మండలంలో 2026..27 కు గాను మొత్తం 12,213 మంది విద్యార్థులకు గాను, అందులో 11,500 మంది అర్హులుగా, 713 మందిని అనర్హులుగా ప్రభుత్వం గుర్తించిందని ఎంపీడీవో మరియదాసు తెలిపారు. అనర్హులుగా గుర్తించినవారిలో ఎవరైనా అర్హులు ఉంటే స్వగ్రామమునకు సరియగు పత్రాలు తీసుకొని వెళ్లి గ్రీవెన్స్ దాఖలు చేసిన యెడల వారు అర్హులుగా గుర్తించి రెండవ లిస్ట్ నందు అర్హులుగా గుర్తించడం జరుగుతుందన్నారు. అలాగే అర్హులు అయినా 11,,500 మంది.తల్లి.కి.11,429మంది కి తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని, మిగిలిన 71మంది తల్లుల అకౌంట్లకు ఎన్ పి సిఐ లింక్ చేయించుకున్న తర్వాత వారి ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.



# రాజంపేట టీడీపీలో పార్టీ వ్యతిరేకులపై చర్యలు తప్పవు!





**•పల్లా శ్రీనివాస్‌కు ఆరు మండలాల నాయకుల వినతి -- స్థానిక ఎన్నికల దృష్ట్యా కఠిన నిర్ణయాలపై హామీ**

ఒంటిమిట్ట: రాజంపేట నియోజకవర్గంలో పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతూ, పార్టీ ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్న నాయకులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ గారిని విజయవాడలో కలిసి కోరారు.

నాయకులు మాట్లాడుతూ, 2019 సాధారణ ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేయని వారు, 2024 ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల విజయానికి సహకరించని వారు, తాజాగా జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూడా పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

పార్టీ జెండాను మోస్తున్న నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుండగా, పార్టీకి నష్టం కలిగించే వారికి ప్రాధాన్యం లభించడం శ్రేణుల్లో అసంతృప్తికి దారితీస్తోందని నాయకులు రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ క్రమశిక్షణను కాపాడేందుకు రాజీపడకుండా నిర్ణయాలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

నాయకుల అభిప్రాయాలను శ్రద్ధగా విన్న రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వారు ప్రస్తావించిన ప్రతి అంశాన్ని పార్టీ అధిష్ఠానం స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని మరింత బలోపేతం చేయడం, క్రమశిక్షణకు విఘాతం కలిగించే వారిపై కఠిన వైఖరి అవలంబించడం తప్పనిసరి అని నాయకులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# జాతీయ పతాక దత్తత దినోత్సవం సందర్భముగా వ్యాసరచన పోటీలు






**జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 22: (కోహెడ ప్రసాదరావు)**

జాతీయ పతాక దత్తత (అధికారికంగా స్వీకరించిన ) దినోత్సవం సందర్భంగా బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి లోని కస్తూరిబా విద్యాలయంలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. 1947 జూలై 22న అప్పటి రాజ్యాంగ సభ పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకాన్ని అధికారికంగా ఆమోది,స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరము ఈ రోజున జాతీయ పతాక దత్తత దినోత్సవం( నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే) గా నిర్వహించుకోవడం జరుగుతుందని లయన్స్ క్లబ్ 320జి, జిల్లా కోఆర్డినేటర్ (పోయెట్రీ) డా. కోహెడ ప్రసాద్ రావు తెలిపారు. లయన్స్ క్లబ్ సేవలను విద్యార్థులకు వివరించారు. కోహెడ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించామని అందులో భాగంగా నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కాగా,ఈ పోటీల్లో ప్రథమ బహుమతి జి ఆర్తి, ద్వితీయ బహుమతి ఆర్. ప్రవస్థి, తృతీయ బహుమతి వి సౌమ్యకు దక్కాయి. లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ అధ్యక్షులు కందారపు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి తూటి చంద్రారెడ్డి, కోశాధికారి జాలిగాం రాజులు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి హిమ బిందు, ఇంచార్జ్ ప్రిన్సిపల్ పి. రజిత, ఉపాధ్యాయినిలు ఆర్. భాగ్యలక్ష్మి, టి. మాయావతి, కే. రామేశ్వరి, జె. సరిత, ఎం. లావణ్య ఎం. స్వాతి అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.

# తాటాకిల్లు దగ్ధమైన ఘటనలో బాధితులకు నాయకర్ ట్రస్ట్ చేయూత





**•రూ.5 వేలు నగదు నిత్యావసరాలు అందించిన బొమ్మిడి సునీత నాయకర్**

**నరసాపురం జూలై 22 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నర్సాపురం మండలం సీతారామపురం (సౌత్ )గ్రామంలో ఇటీవల తాటాకుల ఇల్లు దగ్ధమై, బాధితులు పూర్తిగా నిరాశ్రయులైన ఘటనలో, నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తమ సేవలను అందించింది. నర్సాపురం మండలం, సీతారామపురం (సౌత్ ) గ్రామం, ఎస్టీ కాలనీలో, ఆకుమర్తి శారదకు చెందిన తాటాకుల ఇల్లు పూర్తిగా కాలి దగ్ధమవడంతో, బాధితులు నిరాశ్రయులయ్యారు. విషయం తెలుసుకున్న నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆదేశాల ప్రకారం, ట్రస్ట్ కన్వీనర్ బొమ్మిడి సునీతా నాయకర్ స్పందించి, బాధితులను బుధవారం స్థానిక నాయకులతో కలిసి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.అగ్ని ప్రమాదం జరిగిన తీరును,బాధిత కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, గ్రామస్థులతో కలిసి బాధిత కుటుంబానికి రూ. 5.వేలు నగదు, 25 కేజీల బియ్యం, దుప్పట్లు, వస్త్రాలు నిత్యావసర సరుకులు, మరియు కూరగాయలు అందించి వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు పూర్తిగా అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు ఇంటి మురళి, మండపాటి రాజు, అడబాల అయ్యప్ప నాయుడు, ఆకన సుబ్రహ్మణ్యం, బందెల భారతి, కొప్పాడ కృష్ణవేణి,ఒడుగు పుష్ప వల్లీ, ఎం.జ్యోతి మరియు నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి పెమ్మాడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు.... శాకాంబరి దేవి అలంకరణలో దర్శనమివ్వనున్నారు.

**•ద్వారకాతిరుమల శివారులో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ కండిగలమ్మ పోతురాజు స్వామి వార్ల ఆషాడ మాస బోనాల పండుగ.**

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ద్వారకాతిరుమల శివారులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కండిగలమ్మ వారి శాకంబరీ మహోత్సవాలు ఆషాడ మాస బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. ఈ పండుగ సందర్భంగా గురువారం మధ్యాహ్నం 1.00 గంటలకు ద్వారకాతిరుమల మండలం, గుండుగోలను గ్రామంలోని శ్రీ గంగానమ్మ వారి ఆలయం నుండి బోనాలు బయలుదేరి, అమ్మవారికి సార సమర్పణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది.ఈ వేడుకలకు సంబంధించి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త చిలుకూరి ధర్మారావు వివరాలు వెల్లడించారు. శాకాంబరి అలంకరణలో మూడు రోజులపాటు దర్శనమివ్వనున్నారు. ద్వారకాతిరుమల పరిసర ప్రాంతాలు మరియు గ్రామాల నుండి అమ్మవారి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, రద్దీ నియంత్రణ మరియు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసామన్నారు.ఆషాడ మాసం సందర్భంగా నిర్వహించే ఈ పవిత్ర బోనాల పండుగను భక్తులు అందరూ కనులారా వీక్షించి, అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్త చిలుకూరి ధర్మారావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## తల్లికి వందనం పథకంతో ప్రతి ఇంట్లో విద్యా వెలుగులు : యనమదల

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 22;**




యనమదల వెంకటరామయ్య, కృష్ణవేణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్.

ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం ద్వారా అర్హులైన తల్లులు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం పట్ల మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యనమదల వెంకటరామయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకట్రామయ్య మాట్లాడుతూ... ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ల సమన్వయంతో విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్నారని తెలిపారు. తల్లికి వందనం పథకం రెండో విడతలో భాగంగా ఈ ఏడాది 67.47 లక్షల మంది విద్యార్థులకు 10,120.78 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించారని, ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా వారందరికీ, 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఈ పథకం వర్తింపజేయటం గొప్ప శుభ పరిణామం అని వెంకట్రామయ్య పేర్కొన్నారు.

## మున్సిపల్ కమీషనర్ కి వినతి పత్రం అందచేసిన ఊటుకూరు నాగార్జున్

**నెల్లూరు, జులై 22, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**



నెల్లూరు స్థానిక 13 వ డివిజన్ యలమవారిదిన్నె మెయిన్ రోడ్డు లో ఎన్నో ఏళ్ల నుంచి నివాసం ఉంటున్న ఇళ్లకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఉన్నపళంగా ఇళ్లు ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చిన సందర్భంగా వారికి న్యాయం చేయాలని కోరుతూ వందమందికి పైగా బాధితులతో కలసి, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేని కారణంగా సిటీ ప్లానర్ శ్రీ రఘునాథ్ వినతి పత్రం అందచేసి మున్సిపల్ ఆఫీస్ వద్ద బాధితులతో కలసి ప్రెస్ మీట్ లో పాల్గొని ఈ దుర్మార్గ కూటమి ప్రభుత్వ పేదల వ్యతిరేక విధానాలను ఎండకట్టడం జరిగింది. ప్రజల సమస్యలపై కాక వారి స్వార్థ ప్రయోజనాల కోసం పేద ప్రజల నివాసాలను తొలగించాలనే దుర్మార్గమైన ఆలోచనను తీవ్రంగా ఖండిస్తూ వారికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ నిర్ణయాన్ని పునః సమీక్షించాలని డిమాండ్ చేస్తూ అప్పటివరకు వారి తరఫున ఈ పోరాటం ఆగదని స్పష్టం చేయడం జరిగింది.

## సమక్షమ పథకాలు తల్లికి వందనం అందలేదు న్యాయం చేయండి

**శ్రీ సత్యసాయి జిల్లా జనసముద్రం న్యూస్ అమడగూరు 22/07/2026**



అమడగూరు మండలంజులై 21వ తేదీ 2026 మంగళవారం అమడగూరు మండలం కసముద్రం గ్రామపంచాయతీ కంచిన గారిపల్లి గ్రామానికి చెందినగుడ్ల ఆంజనేయులువిలేకరులతో మాట్లాడుతూ2025 సంవత్సరము జూలై నుండి 2026 జులై నెలన 21వ తేదీ ఏడో నెల మంగళవారం ఈరోజు వరకు తల్లికి వందనము సమక్షేమ పథకాలు ప్రభుత్వం తరఫున ఏ పథకాలు అందలేదు. నా భూమి సర్వే నెంబరు 474 ఆరవ లెటర్ కంచన గారి పల్లి విస్తీర్ణము 0 50 సెంట్లు అమ్మడగూరు గ్రామం పొలం భూమి సర్వే నెంబరు 413. విస్తీర్ణము రెండు ఎకరాల 71 సెంటు నా పేరుతో భూమి ఉన్నది మొత్తము విస్తీర్ణము మూడు ఎకరాల 71 సెంటు భూమ్మీద నా పేరుతో కలదు అయితే 2025 సంవత్సరము జూలై నెల పొరపాటున నా ఆధార్ నా పేరుతో మిగులు భూమి ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 700 ఖాతా 523 ఎకరాలు. సర్వే నెంబరు 387 పైకి మూడు ఎకరాల 13 సెంట్లు నా పేరుతో ఆన్లైన్లో మిగులు భూమి ఉన్నందువలన ప్రభుత్వం తరఫున తల్లికి వందనము సమక్షం పథకాలు అందలేదు ఈ విషయంపై మండల తాసిల్దారు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ అమరావతి రెవెన్యూ శాఖలో అర్జీలు ఇచ్చిన ఫలితం శూన్యం న్యాయం చేయాలని కోరుతున్నాం మండల తాసిల్దార్ మారుతి ప్రకాష్ వివరణ కోరగా శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ తెలియజేసిన విచారించి న్యాయం చేస్తామని తెలిపారు న్యాయం జరను పక్షంలో ఆమడగూరు మండల తాసిల్దార్ కార్యాలయం ముందర రిలే నిరాహార దీక్ష చేస్తానని ఆయన తెలిపారు ఈ విషయం పైన ప్రజాసంఘాలు నాయకులు అందరూ సహకరిస్తారని కోరుతున్నాను

## ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేస్తాం-ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 22**



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెంలో బాధితులు చేపట్టిన నిరాహార దీక్ష బుధవారానికి ఏడో రోజుకు చేరుకుంది. రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో బాధితులు, స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు దీక్షా శిబిరాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, తమకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుల సమస్యను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఉన్నతాధికారులతో కూడా చర్చించి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.అనంతరం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు బాధితులకు తమ సంఘీభావాన్ని ప్రకటించి, సమస్య పరిష్కారం అయ్యే వరకు అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ,కొర్రు రామమూర్తి, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి పొటుకూరి సన్యాసిరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొర్రు పుల్లయ్య, పొటుకూరి ప్రసాద్, ఎలమంచిలి వరహాలబాబు, నవరంగి వెంకటరావు, బూదరాళ్ల టీడీపీ సీనియర్ నాయకుడు మొట్టడం శ్రీను తదితరులు పాల్గొని బాధితులకు మద్దతు తెలిపారు.

## కాకరపాడు--కొయ్యూరు రహదారిని డబుల్ రోడ్డుగా అభివృద్ధి చెయ్యాలి -సీపీఐ డిమాండ్

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది జూలై 22**



అల్లూరి జిల్లా కొయ్యురు కాకరపాడు నుంచి కొయ్యూరు మండల కేంద్రం వరకు రహదారిని డబుల్ రోడ్డుగా విస్తరించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని సీపీఐ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఈ రహదారిని విశాలీకరిస్తామని ప్రకటించిన అధికారులు రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి, కొలతలు కూడా చేపట్టారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఉన్న సింగిల్ రోడ్డునే పునరుద్ధరిస్తే భవిష్యత్తులో పెరుగుతున్న వాహనాల రద్దీకి అది ఏమాత్రం సరిపోదని, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కొయ్యూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, వాణిజ్య కేంద్రాలకు ఈ రహదారే ప్రధాన మార్గమని, ప్రతిరోజూ వందలాది వాహనాలు, ప్రజలు ఈ రోడ్డును వినియోగిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రద్దీ కారణంగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, అత్యవసర సేవల వాహనాల రాకపోకలకూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కాకరపాడు నుండి కొయ్యూరు వరకు డబుల్ రహదారిని నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారి నిర్మాణం చేపడితేనే ప్రమాదాలు తగ్గడంతో పాటు ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, సీనియర్ సీపీఐ నాయకులు శివలంక కొండలరావు, మాదల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అయోమయంలో నిర్వాసితులు

**సీపీఐ కుక్కునూరు కార్యదర్శి కొన్నె.లక్ష్మయ్య**

**కుక్కునూరు, 22 జూలై 2026 జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**




పోలవరం ప్రాజెక్టు 41.15 కాంటూరు పరిధిలో ముంపుకు గురైవుతున్న కుక్కునూరు మండలంలోని పోలవరం నిర్వాసితుల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె.లక్ష్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన ఈ ప్రాంత నిర్వాసితులకు సంక్షేమ పథకాలు స్థానికంగా అందకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిర్వాసితులను వారికి కేటాయించిన ఇళ్లకు తరలించకుండానే ఇళ్ల సర్వే ప్రక్రియ కూడా తాడ్వాయి,చల్లావారి గూడెం వంటి పునరావాస కేంద్రాల్లో నమోదు చేయడం ఆశ్చర్యంగా ఉందనిన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు విడుదల చేసిన తల్లికి వందనం పథకంలో ముంపు విద్యార్థుల వివరాలు పునరావాస కేంద్రాల్లోనే పేర్కొనడం విడ్డూరమని వ్యక్తం చేశారు. దీంతో వారంతా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిర్వాసితుల తరలింపు విషయంలో పూర్తి విధివిధానాలు పేర్కొనకుండా అన్యాయం చేయడం సరి కాదన్నారు.కాగా ఒకే ప్రాజెక్టు ముంపులో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువతకు ప్యాకేజీ వర్తింపులో కటాఫ్ తేదీ 2022, ఏలూరు జిల్లాలో అదే కటాఫ్ తేదీ 2017 అమలు చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు.కుక్కునూరు మండలంలో నిర్వాసితులు పడుతున్న సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఈనెల 24న జరుగనున్న ప్రజాదర్బార్

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జూలై 22;**



ఈ నెల 24 అనగా శుక్రవారం సాయంత్రం 4 గంటలకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించబడుతుంది. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరడమైనది.

# ‘చలో రాజ్‌భవన్’ నిరసన కార్యక్రమం

చలో రాజ్‌భవన్’ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మైనారిటీల సంక్షేమ �ċ ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్; రాహుల్ గాంధీ నిర్బంధాన్ని, విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండించారు

హైదరాబాద్: ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) దేశవ్యాప్త పిలుపు మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ‘చలో రాజ్‌భవన్’ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీల సంక్షేమ �ċ ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి శ్రీ మొహమ్మద్ అజహరుద్దీన్ పాల్గొన్నారు.

లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల నిర్బంధాన్ని ఖండిస్తూ, నీట్ (చీజుజు) ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు.

నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీ రాజ్‌భవన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు శ్రీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంతకుముందు విద్యార్థుల ఆందోళనలో కూడా పాల్గొన్న మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్, విద్యార్థులకు తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు ప్రదర్శించిన




దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ:

ᵧ”లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారి నిర్బంధాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. విద్యార్థులకు అండగా నిలబడి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన ప్రతిపక్ష నాయకుడిని నిర్బంధించడం ప్రజాస్వామ్య విభేదాలను అణచివేయాలనే ఆందోళనకర ధోరణికి నిదర్శనం. మన యువత ఆందోళనలకు బలప్రయోగం కాదు, సంభాషణతో పాటు న్యాయం జరగాలి. ప్రతి విద్యార్థి గొంతుకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది.”‘

విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జ్‌ను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ:

ᵧ”విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ పూర్తిగా ఖండనీయమైనది, అత్యంత దురదృష్టకరమైనది. విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుండగా బలప్రయోగానికి ఎలాంటి న్యాయసమ్మత కారణం లేదు. పోలీసుల చర్యల వల్ల అనేక మంది విద్యార్థులు గాయపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి అధికార దుర్వినియోగానికి స్థానం లేదు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు బాధ్యత వహించి, సమగ్ర విచారణ జరిపి, అధిక బలప్రయోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.”‘

నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై మంత్రి మాట్లాడుతూ, ఈ ఘటన దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల విశ్వాసాన్ని దెబ్బతీసిందన్నారు. పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, నిష్పాక్షికత, విశ్వసనీయత ఉండేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్య విలువలు, విద్యార్థుల హక్కులు, రాజ్యాంగ స్ఫూర్తి పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్ స్పష్టం చేశారు. శాంతియుత ప్రజాస్వామ్య నిరసనలను అణచివేసే ప్రతి ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున గట్టిగా ఎదిరిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ఈరాహుల్ గాంధీకి మద్దతుగా..

**సంగారెడ్డిలో ఆందోళనలు కొనసాగిస్తూనే ఉంటాం**
**రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ మంగళవారం ముంబై- హైదరాబాద్ నేషనల్ హైవే దిగ్బంధించాం**
**సంగారెడ్డి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టాం**
**1000 మంది కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి నల్ల టీషర్ట్స్ ధరించి అయిదు కిలోమీటర్లు ర్యాలీ చేస్తాం**
**రాహుల్ గాంధీ ఆందోళన చేసినన్ని రోజులు సంగారెడ్డిలో ఆందోళనలు జరుగుతూనే ఉంటాయి**
**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై విచక్షణారహితంగా లాటిఛార్జ్ చేయడం, ఢిల్లీలో ప్రధానమంత్రి ఇంటి వద్ద నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీని అరెస్టు చేయడానికి నిరసనగా సంగారెడ్డి పట్టణంలో బుధవారం టీపీసీసీ



వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి ఆయన రాంనగర్ రామ మందిరం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం గంజు మైదానం వద్ద మహాత్మా గాంధీకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామ్ నగర్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ ఐబీ చౌరస్తా, బైపాస్ రోడ్, బసవేశ్వర చౌక్, పోతిరెడ్డిపల్లి చౌరస్తా, కలెక్టరేట్, న్యూ బస్టాండ్ మీదుగా తిరిగి రామ్ మందిర్ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు రాహుల్ గాంధీకి మద్దతుగా నినాదాలు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థుల పట్ల అమానుషంగా వ్యవహరించిందంటూ మండిపడ్డారు. జగ్గారెడ్డి తన భార్య నిర్మలను బైక్ మీద కూర్చోబెట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు.

అనంతరం రామ్ మందిర్ వద్ద జగ్గారెడ్డి విలేకరులతో మాట్లాడారు.
జగ్గారెడ్డి మాట్లాడుతూ
మూడు రోజులుగా విద్యార్థులు నీట్ పేపర్ లీకేజీ ఘటనపై ఢిల్లీలో ఆందోళనలు చేస్తున్నారు
దేశంలో నిరుద్యోగం పెరిగిపోయింది.మూడో సారి మోదీ ప్రధాని అయినా యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదనీ ఆరోపించారు
నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ
పేపర్ లీకేజీల ఘటనను నిరసిస్తూ వేలాది మంది విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారన్నారు
ఢిల్లీలో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయి
ఆందోళన చేస్తున్న విద్యార్థులను దారుణంగా రక్తం వచ్చేలా కొట్టారనీ అన్నారు
ఈ ఘటనని నిరసిస్తూ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ ఇంటిని ముట్టడిస్తే అరెస్ట్ చేశారనీ
విద్యార్థులకు ప్రధాని క్షమాపణ చెప్పాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు
రాహుల్, ప్రియాంక గాంధీలతో పాటు విద్యార్థులకు మద్దతుగా ప్రతి రోజు నిరసన కార్యక్రమాలు చేస్తాంఅని తెలిపారు

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయంపై దాడి యత్నం ఘటనపై కరీంనగర్ సీపీకి బీజేపీ ఫిర్యాదు

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు కాంగ్రెస్ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారి కరీంనగర్‌లోని క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడికి యత్నించిన ఘటనపై బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కరీంనగర్ నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు గారితో కలిసి కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఈరోజు మధ్యాహ్నం సుమారు 12:15 గంటల సమయంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు సుమారు 50 మందికి పైగా కాంగ్రెస్ నాయకులు,



కార్యకర్తలు కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలోకి అక్రమంగా ప్రవేశించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందిపై దాడికి యత్నించడంతో పాటు, వారిని అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది ప్రాణాలకు ముప్పు కలిగించేలా ప్రవర్తించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అదే సమయంలో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసు సిబ్బందిని సైతం అడ్డుకొని, వారి విధుల నిర్వహణకు ఆటంకం కలిగించారని ఆరోపించారు. శాంతిభద్రతలకు



విఘాతం కలిగిస్తూ ఎంపీ కార్యాలయంలోకి చొరబడి సిబ్బందిపై దాడికి యత్నించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎన్నం ప్రకాష్, కో-ఆప్షన్ సభ్యులు బల్బీర్ సింగ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాపాక ప్రవీణ్, బీజేపీ నాయకులు పుప్పాల రఘు, కరండ్ల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్లెస్ రోడ్ నుండి లోక్ భవన్ వరకు భారీ ర్యాలీ

చలో లోక్ భవన్ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

విద్యార్థుల సమస్యలపై గళం విప్పుతూ ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం వద్ద శాంతియుత ధర్నా నిర్వహించిన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఝ×జజ) పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన “చలో లోక్ భవన్” నిరసన కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ నుండి లోక్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు,



టీపీసీసీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ గారి సారథ్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ మరియు డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. విద్య, ఉపాధి, యువత భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను లేవనెత్తే ప్రతి గొంతును అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం దురదృష్టకరమని విమర్శించారు.

దేశంలోని విద్యార్థులు, యువతకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తుందని బండి రమేష్ స్పష్టం చేశారు.

## పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు మెయిల్ క్రిష్ణారెడ్డి కషి...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జులై. 22.**

మండలంలోని పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సేవలతో ఆర్థిక చేయూతను అందించి...వారి వారి రంగాల్లో ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు వారికి వెన్నంటే ఉంటున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు. పీ4(పబ్లిక్-- ప్రైవేట్ -- పీపుల్ -- పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో






భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థికసాయంతో మండలంలోని శేరీ కల్వపూడికి చెందిన తిరువీధుల వెంకటరమణకు రూ.57,400తో జీవనోపాధిగా కిరణా దుకాణం యూనిట్‌ను ఏపీఎంఏఎస్ ద్వారా అందజేశారు. అలాగే వేమవరానికి చెందిన మహ్మద్ మునీరునీసాకు రూ.60వేల విలువైన వాటర్ సర్వీసింగ్ యూనిట్‌ను అందించారు. అలాగే వడ్లమన్నాడు శివారు రెడ్డిపాలానికి చెందిన పామర్తి నాగ శ్రీనివాసరరావుకు గొర్రెల పెంపెకం యూనిట్ నిమిత్తం రూ.62,800ను అందజేశారు. పేద కుటుంబాలకు మెయిల్ క్రిష్ణారెడ్డి ఈ సేవలను అందించి ఆయా కుటుంబాలకు కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.

## బిడ్డల బంగారు భవిష్యత్తుకు ‘తల్లికి వందనం’

**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధిజూలై 22**

రాష్ట్రంలో విద్యానభ్యసిస్తున్న బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తోందని జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తల్లులు ఖాతాల్లో తల్లికి వందనం పథకం నగదు ప్రభుత్వం జమ చేడయం పట్ల ఓ ప్రకటనలో



హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గం పరిధిలో దాదాపు 40,386 విద్యార్థులకు గానూ 27,732 మంది తల్లుల ఖాతాలో రూ. 60 కోట్ల 57 లక్షల 90 వేల నగదును జయ చేశామని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ఇచ్చిమాటకు కట్టుబడి విద్యార్థుల కోసం రెండో విడత తల్లికి వందనం పథకం అమలు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విద్యలో నాణ్యత ప్రమాణాలకు పెద్దపీత వేస్తూ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర , డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాలను ఎంతో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.

## గ్రామాల్లో ‘స్వచ్ఛ పథం’తో పరిశుభ్రం

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జులై. 22.**

స్వచ్ఛపథంతో గ్రామాలన్నీ పరిశుభ్రంగా మారున్నాయని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు. మండలంలోని 22గ్రామ పంచాయితీల పరిధిలో ‘స్వచ్ఛ పథం‘ కార్యక్రమాన్ని బుధవారం విస్తతంగా నిర్వహించారు. మండలంలోని డోకిపర్రు, కౌతవరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్వచ్ఛ పథం కార్యక్రమంలో ఇమ్రాన్ ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఎండీఓ ఇమ్రాన్





ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత అధికారులకు తగు మార్గదర్శకాలు జారీ చేశారు. చెత్త సంపద కేంద్రాలతో వచ్చే ఆదాయంతో గ్రామాల నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని అధికారులు ఈ సందర్భంగా ఇమ్రాన్ పిలుపునిచ్చారు. గ్రామ కార్యదర్శులు డి.ఫణిదీప్, బలగం వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకంతో ప్రతి ఇంటా విద్యా వెలుగు : నవులూరి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 22;**

ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “తల్లికి వందనం” పథకం ద్వారా అర్హులైన తల్లులు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం పట్ల అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ... ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ల సమన్వయంతో విద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్నారని తెలిపారు. తల్లికి వందనం పథకం రెండో విడతలో భాగంగా ఈ ఏడాది 67.47 లక్షల మంది విద్యార్థులకు 10,120.78 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించారని, ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా వారందరికీ ఈ పథకం వర్తింపజేయటం గొప్ప శుభ పరిణామం అని శివారెడ్డి పేర్కొన్నారు.



**నవులూరి శివారెడ్డి, అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.**

# ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ కుందుర్పిలో 50 మంది విద్యార్థులకు ఉచిత పలకల పంపిణీ.



**కుందుర్పి, జూలై,22,జనసముద్రం న్యూస్ :**
మండలంలోని ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ కుందుర్పి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన 50 మంది విద్యార్థులకు బుధవారం ఉచితంగా పలకలు పంపిణీ చేశారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించి, వారికి అవసరమైన ప్రాథమిక విద్యా సామగ్రిని అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయుడు ఆర్. రవికుమార్, పాఠశాల ఎండీఎం ఏజెన్సీ ప్రతినిధి పూల వెంకటేష్, పాఠశాల ఆయా కుందుర్పమ్మ తమ స్వంత ఖర్చులతో పలకలను అందజేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. వారి సేవాభావాన్ని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు రావడం అభినందనీయమన్నారు.
పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తున్న ఆర్. రవికుమార్, పూల వెంకటేష్, కుందుర్పమ్మలకు పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# చిన్న వెంకన్న సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి గోపాల కృష్ణారావు

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూలై 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట గోపాల కృష్ణారావు కుటుంబ సమేతంగా బుధవారం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు .
ప్రదక్షిణలు అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను ,శేష వస్త్రాన్ని సమర్పించారు.



ఏఈవో మెట్టపల్లి దుర్గారావు స్వామివారి జ్ఞాపికను అందించారు.
వీరితోపాటు ఆలయ అధికారులు,సూపరింటెంట్ ఐ వి రామారావు, జి సుబ్రమణ్యం, అర్చకులు , తహసిల్దార్, సీఐ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణం లో జరిగిన టీడీపీ ముఖ్య సమావేశం





**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, జూలై 22;**
మాచర్ల టౌన్ అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో నెహ్రూనగర్ టీడీపీ పార్టీ ఆఫీసులో ప్రతి నెలలో 3వ బుధవారం మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అదేశాల మేరకు బుధవారం ముఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాచర్ల టౌన్ లోని పలు బూత్ లలో 27వ తేదీ నుంచి డోర్ టు డోర్ కార్యక్రమం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ పాల్గొనాలని క్లస్టర్ 3 మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ ఇన్చార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు పాల్గొనటం జరిగింది.

# ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు:-ఎస్సై ఉమాశంకర్



**నెల్లూరు,జూలై 21, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఉమాశంకర్ తెలిపారు.
బుచ్చిరెడ్డిపాలెం పట్టణం వైయస్సార్ కూడలిలో ఆయన వాహన తనిఖీలు చేపట్టారు.
సరైన పత్రాలు లేని వాహనాలకు చలానాలు విధించారు.
మద్యం తాగి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు అతివేగంగా ప్రయాణిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలి




**- బుచ్చిలో జనసైనికుల భారీ పాదయాత్ర.**
**- భారీ మద్దతు బ్రహ్మరథం పట్టిన ప్రజలు.**

**నెల్లూరు,జూలై 21, జన సముద్రం జిల్లా ప్రతినిధి**
జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శాస్త్ర చికిత్స అనంతరం త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని బుచ్చి జనసేన నేత చరమణ సురేష్ అన్నారు. మంగళవారం బుచ్చిరెడ్డిపాలెం నుండి ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ కామాక్షితాయి ఆలయం వరకు జనసేన నేతలు వీర మహిళలు జనసైనికులతో కలిసి భారీగా పాదయాత్ర నిర్వహించారు. బుచ్చి నుంచి సాగిన ఈ పాదయాత్ర కు ప్రజలు మద్దతు పలికి నిరాజనం పట్టారు. ఈ సందర్భంగా జనసేన నేత సురేష్ మాట్లాడుతూ ప్రపంచానికి సూర్యుని వెలుగులు ఎంత అవసరమో అలాగే పవన్ కళ్యాణ్ సేవలు ప్రజలకు అంతే అవసరమని అన్నారు. ప్రజా క్షేత్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సమస్యలు పవన్ కళ్యాణ్ పరిష్కరించారన్నారు. ఆయన త్వరగా ఆరోగ్యం నిండు కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని, ప్రజలకు సేవలు అందించాలని ఈ పాదయాత్ర తలపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొట్టిపాళ్ళ గ్రామంలో జరిగిన కార్డెన్ చర్చ్ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**వెల్దుర్తి మండలం, జూలై 22;**
స్థానిక సంస్థల ఎన్నికలు దృష్ట్యా ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మాచర్ల రూరల్ సీఐ వేణు ఆధ్వర్యంలో పలువురు పోలీసు సిబ్బంది సమక్షంలో బుధవారం మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గొట్టిపాళ్ళ గ్రామంలో కార్డెన్ చర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్డును చర్చ్ కార్యక్రమంలో మాచర్ల రూరల్ సీఐ వేణుతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన చర్చ్ లో 20 ద్విచక్ర వాహనాలు, ఒక



ట్రాలీ ఆటో, 7 గొడ్డల్లు, ఒక కత్తి స్వాధీనం చేసుకున్నామని మాచర్ల రూరల్ సీఐ వేణు తెలియజేశారు.
**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**



తల్లిదండ్రులు తమ పిల్లలను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు సుదూర ప్రాంతాలకు వెళ్ళేటపుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని తెలిపారు.

# దుర్గి మండలంలో జరిగిన ‘పొలం పిలుస్తోంది‘ పిఎండీఎస్ (పొడి విత్తన సాగు) విధానాలపై రైతులకు అవగాహన కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి, జూలై 22 :**
రైతు సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పునఃప్రారంభించిన “పొలం పిలుస్తోంది“ కార్యక్రమం బుధవారం దుర్గి మండలంలో జరిగింది. దుర్గి మండల వ్యవసాయ శాఖ అధికారి వై. అమీర్ రెడ్డి , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది (ఆర్ వైఎస్ ఎస్) తో కలిసి గ్రామాలలోని పంట పొలాలను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితులను తట్టుకుని, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించడానికి (ప్రీ-మాన్‌సూన్ డ్రై సోవింగ్) సాంకేతికత రైతులకు ఒక అద్భుతమైన వరం అని కొనియాడారు.

**కార్యక్రమంలోని ముఖ్య విశేషాలు :**
**పిఎండిఎస్ సాగుపై ప్రత్యక్ష ప్రదర్శన :**
ఎల్-నినో మరియు కరువు పరిస్థితులను తట్టుకునేలా ఆముదం, కందులు, సజ్జలు, అలసందలు, గోరుచిక్కుడు వంటి సుమారు 25 రకాల బయోడైవర్సిటీ విత్తనాలతో ‘విత్తన గుళికల తయారీ విధానాన్ని రైతులకు ప్రాక్టికల్‌గా చేసి చూపించారు.
భూసార రక్షణ : పిఎండిఎస్ పద్ధతి ద్వారా భూమి ఎల్లప్పుడూ పచ్చదనంతో నిండి ఉండటమే కాకుండా, మట్టిలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి రసాయన ఎరువుల వాడకం 50% వరకు తగ్గుతుందని అధికారులు వివరించారు.
**పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం**
రసాయన మందులు పక్కన పెట్టి బీజామృతం, ఘన జీవామృతం వంటి సహజ సిద్ధమైన పద్ధతులలో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం (ఏపీసిఎన్ఎఫ్) వైపు రైతులు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.
**ఈ-పంట నమోదు పరిశీలన:**
ప్రస్తుత ఖరీఫ్ సీజన్ పంటల నమోదుకు సంబంధించి ‘ఈ-పంట‘ (e`Crop) నమోదు ప్రక్రియను, పీఎం డిఎస్ కిట్ల పంపిణీ ని అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖరీఫ్ 2026 సీజన్‌కు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్బీవై) మరియు సవరించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్డబ్ల్యూబిసిఐఎస్) నమోదుకు పత్తి పంట కు 1900/-, మిరప 360/-, కంది పంట 40/- రూపాయలు ప్రీమియం చెల్లించి అన్ని పంటలకు ఇన్సూరెన్స్ చేయించాల్సిందిగా కోరారు.
ఆఖరి తేదీ 31-07-2025 గా ప్రకటించింది. దుర్గి మండలం రైతులకు ఈ సమాచారం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల వ్యవసాయ అధికారి (ఏఎఓ)వై. అమీర్ రెడ్డి , వెటర్నరీ డాక్టర్ దిలీప్, వ్యవసాయ విస్తరణ అధికారి కె.రంగా నాయక్ , ప్రకృతి వ్యవసాయ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు (సిఆర్పీలు), గ్రామ సహాయకులు అశోక్ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# తమ్మయ్యదొడ్డిలో ప్రకృతి వ్యవసాయ పరిరక్షణపై అవగాహన సదస్సు.

**కుందుర్పి, జూలై,22, జనసముద్రం న్యూస్ :**
మండల పరిధిలోని తమ్మయ్యదొడ్డి గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయ పరిరక్షణలో భాగంగా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐ ఎఫ్ యస్ ) అధికారి యశోద భాయ్ హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.
ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనంతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సేద్యం వైపు రైతులు అడుగులు వేయాలని సూచించారు. ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి



బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.
అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని, గ్రామాల్లో ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి రైతు, ప్రతి గ్రామస్థుడుబాధ్యతగావ్యవహరించాలనిసూచించారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, వాటి ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా నుంచి వీరభద్రరెడ్డి, రుద్రయ్య, కుందుర్పి మండల బృందం సభ్యులు, రైతులు లక్ష్మణమూర్తి, వీరమాసయ్య, చంద్ర, నిజవల్లి, బాలవర్ధన్ రాజు, తమ్మయ్యదొడ్డి గ్రామ రైతులు, తూముకుంట తిప్పేస్వామి, బండమీదపల్లి గ్రామ రైతులు, ఎర్రగుంట, జంబుగుంపల గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మదనపల్లె పట్టణ ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా నీటి సరఫరా జరగాలి- జిల్లా కలెక్టర్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూలై 22:-**
మదనపల్లె పట్టణ ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని కొన్ని వార్డుల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, మున్సిపల్ ఇంజనీర్లతో కలిసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి సరఫరా పరిస్థితిని పరిశీలించారు.
ముందుగా రామారావు కాలనీలోని సంప్‌ను పరిశీలించారు. సంపు ద్వారా నీటి సరఫరా వ్యవస్థ గురించి అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరాను వేగవంతం చేయాలని, సంప్‌లను వేగంగా నింపేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన అగ్నిమాపక శాఖ వాహనాలను వినియోగించాలని కలెక్టర్ సూచించారు. అలాగే అదనంగా వాహనాల అవసరం ఉంటే, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ), రవాణా శాఖ అధికారులు ప్రైవేట్



వాహన యజమానులతో సమన్వయం చేసి అవసరమైన వాహనాలను మున్సిపాలిటీకి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.
అనంతరం వేంపల్లి చెరువును సందర్శించిన జిల్లా కలెక్టర్... చెరువులో నీటి లభ్యత, బోర్ల పరిస్థితి, నీటి సరఫరాకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. అక్కడి వేంపల్లి సంప్‌ను తనిఖీ చేసి పట్టణంలోని మొత్తం తాగునీటి సరఫరా వ్యవస్థను సమీక్షించారు.
పట్టణంలో నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సంక్రమించి, నీటి పంపిణీని స్ట్రీమ్‌లైన్ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.
ప్రజలకు నిరంతరాయంగా, సురక్షితమైన తాగునీరు అందించేందుకు పటిష్టంగా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు, జ్ఞాపక శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం ,జూలై 23,2026

# ఘనంగా సన్రైజ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ జయభేరి వేడుకలు.



నెల్లూరు, జులై 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరు నగరంలోని అన్నమయ్య సర్కిల్, పిచ్చిరెడ్డి కళ్యాణమండపంలో సన్రైజ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ జయభేరి వేడుకలు మంగళవారంఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ తార పాయల్ రాజపుత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సన్రైజ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్స్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరలోనే ఫ్లాట్లు కొనుగోలు చేయబడునని తెలిపారు. ఈ సంస్థ నందు మంచి బిజినెస్ చేసిన ఉద్యోగస్తులకు సినీ తార పాయల్ రాజపుత్ చేతులు మీదుగా అవార్డులు ప్రధానం చేశారు. ప్రతి ఒక్కరూ సన్రైజ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సందర్శించి మీ కలలను సహకారం చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సన్రైజ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్స్, సిబ్బంది, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యవంతమైన ప్రజల జీవనం

**-ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించండి.**
**-రసాయన ఎరువులు వద్దు, సేంద్రియ ఎరువులు వాడకమే ముద్దు.**





కుందుర్పి, జూలై,22, జనసముద్రం న్యూస్ :

ప్రకృతి వ్యవసాయం ద్వారానే ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవనంతోపాటుపర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని, కన్సర్వేషన్ ఆఫ్ ఫారెస్ట్, ఐపీఎస్ అధికారి యశోద బాయి పేర్కొన్నారు. బుధవారం

మండల పరిధిలోని తమ్మయ్యదొడ్డి గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంను అటవీ శాఖ అధికారులు సందర్శించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ,ఐ ఎఫ్ యస్ , అధికారి యశోద భాయ్ హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనంతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్రకృతి సేద్యం వైపు రైతులు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని, గ్రామాల్లో ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి రైతు, ప్రతి గ్రామస్థుడు బాధ్యతగా జవాబుదారీతనంగా వ్యవహరించాలని కోరారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, వాటి ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కలిగిన అనుభవం వున్న రైతులును పకృతి వ్యవసాయంపై అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో అనంతపురంజిల్లా నుంచి వీరభద్రరెడ్డి, రుద్రయ్య, కుందుర్పి మండల బృందం సభ్యులు, రైతులు లక్ష్మణమూర్తి, వీరమాసయ్య, చంద్ర, నిజవల్లి, బాలవర్ధన్ రాజు, తమ్మయ్యదొడ్డి గ్రామ రైతులు, తూముకుంట తిప్పేస్వామి, బండమీదపల్లి గ్రామ రైతులు, ఎర్రగుంట, జంబుగుంపల గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు అవగాహన

## పంటల బీమా నమోదు, ఎరువుల లభ్యతపై సూచనలు



అర్థవీడు, జూలై 22 (జన సముద్రం న్యూస్)

అర్థవీడు మండలంలోని నాగులవరం, కాకర్ల గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సజ్జా మనోహర్ పాల్గొని గ్రామాల్లో సాగులో ఉన్న పత్తి, టమాట పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద సాగు చేసిన పంటలకు ఈ నెల 31వ తేదీలోపు బీమా నమోదు చేసుకోవాలని సూచించారు.

మండలంలో రైతులకు అవసరమైన మేరకు యూరియా, డీఏపీ ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అయితే ఎరువుల విక్రయాలు ఏపీఎఐఎంస్ 2.0 యాప్ ద్వారానే జరుగుతాయని, రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకుని తాము సాగు చేసిన పంటల ఆధారంగా ఎరువులు కొనుగోలు



చేసుకోవాలని సూచించారు.

అలాగే ఎల్నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, రైతులుకంది,ఆముదం, మినుములు వంటి వర్షాభావాన్ని తట్టుకునే పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది బాల వెంకటేశ్వర్లు, ఎస్.కె. ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం:-డాక్టర్ షేక్ మహబూబ్ వలి



మార్కాపురం, జూలై 22 (జన సముద్రం న్యూస్)

ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న విద్యార్థుల ఆందోళనల సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం తరఫున ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. ప్రజల గొంతుకను అణచివేసే చర్యలకు కేంద్ర ప్రభుత్వం స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు ఐక్యంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే దేశ భవిష్యత్తు, విద్యార్థుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని, రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందనే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# జి వో .నెంబర్ . 396ను ఉపసంహరించాలి డాక్యుమెంట్ రైటర్ల పొట్ట కొట్టవద్దు

## - పెన్‌డౌన్ సమ్మెకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంఘీభావం

## మదనపల్లెలో ఎస్. నిసార్ అహమద్ ఆధ్వర్యంలో మద్దతు కార్యక్రమం

జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూలై 22:-

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి వో నెంబర్ 396కు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్లు చేపట్టిన పెన్‌డౌన్ సమ్మెకు మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్. నిసార్ అహమద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.

**ఈ సందర్భంగా ఎస్. నిసార్ అహమద్ మాట్లాడుతూ,**

వో నెంబర్. 396 ద్వారా ప్రతిపాదించిన మార్పులు వేలాది మంది డాక్యుమెంట్ రైటర్ల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ సేవల్లో మార్పులు తీసుకురావాలనుకుంటే సంబంధిత వర్గాలతో విస్తృతంగా చర్చించి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ప్రజల ఆస్తులు, హక్కుల పై ప్రైవేట్ పెత్తనం తగదని అన్నింటికీ పి పి పి అనే మంత్రాన్ని జపిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు శపిస్తున్నారని అన్నారు.

డాక్యుమెంట్ రైటర్ ల సంఘం అధ్యక్షులు గుణశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే పేరుతో సంప్రదాయ వృత్తులను దెబ్బతీసే విధానాలు అమలు చేయడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. సాంకేతికతను స్వాగతిస్తున్నప్పటికీ, దాని వల్ల వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి తలెత్తకూడదన్నారు.

మాజీ మునిసిపల్ చైర్మన్ మనుజా రెడ్డి మాట్లాడుతూ





డాక్యుమెంట్ రైటర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి, వో నెంబర్ 396లో ఉన్న వివాదాస్పద అంశాలను పునఃసమీక్షించి, అవసరమైతే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఎస్ ఈ సి సభ్యురాలు షమీమ్ అస్లాం మాట్లాడుతూ డాక్యుమెంట్ రైటర్ల సంఘాలతో చర్చలు జరిపి, వారి ఉపాధికి పూర్తి భరోసా కల్పించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

వై ఎస్ ఆర్ సి పి మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ రెడ్డి మాట్లాడుతూ , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, సంప్రదాయ వృత్తిదారుల పక్షాన నిలుస్తుందని, ప్రతిపాదిత రిజిస్ట్రేషన్ సర్వీస్ కేంద్రాల ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని , డాక్యుమెంట్ రైటర్ల న్యాయమైన పోరాటానికి పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సి సభ్యురాలు షమీమ్ అస్లాం, మునిసిపల్ మాజీ చైర్మన్ మనుజా రెడ్డి, మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి వి.ఎస్. రెడ్డి, డాక్యుమెంట్ రైటర్ ల సంఘం అధ్యక్షుడు రంగు గుణశేఖర్ , ఉపాధ్యక్షుడు నాగముద్రేంద్ర, కార్యదర్శి నందా , రెడ్డెప్ప యాదవ్, లవానీ మొహమ్మద్ ఖాన్, రైటర్లు సాయి శేఖర్ రెడ్డి, మురళి, పి. రమేశ్ , నూర్ మొహమ్మద్, దేవిక, భువనేశ్వరి, నాయకులు గ్రానైట్ మహేశ్, బయ్యారెడ్డి, కొత్తపల్లి మహేశ్, పాల్ చంద్రశేఖర్, ఈశ్వర్ నాయక్, సుధాకర్, మాధవ రెడ్డి, యూనస్, బొమ్మిశెట్టి మధు, ఎన్. నవాజ్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, చరణ్, నూర్ మొహియుద్దీన్ ఖాన్, ఆవుల సోమశేఖర్ రెడ్డి, సాంబశివా రెడ్డి, ముజీబ్, సాధిక్, చరణ్, శారదా రెడ్డి, వినుతబాయి, మంజుల, ధనలక్ష్మి, షేక్ జబి, జహీర్, సాధిక్, సమద్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెంకటాచలం గ్రామపంచాయతీలో పల్లెవీక్షణం

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించనున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు, జూలై 22: జనసముద్రం జిల్లా ప్రతినిధి.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేపట్టిన "పల్లెవీక్షణం" కార్యక్రమం ఈనెల 23న (గురువారం)వెంకటాచలం మండలం వెంకటాచలం గ్రామపంచాయతీలో నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించడంతో పాటు ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలను సమీక్షించనున్నారు.

పర్యటనలో భాగంగా వడ్డిపాలెంలో ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద చేపట్టిన ఫీల్డ్ ఛానల్ పునరుద్ధరణ పనులను పరిశీలిస్తారు. అనంతరం జల జీవన్ మిషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ను సందర్శించి తాగునీటి సదుపాయాలను సమీక్షిస్తారు. అలాగే వీరన్న కానుపూరు చెరువు కట్ట అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇవ్వనున్నారు.

తదుపరి వెంకటాచలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి వైద్య సేవలపై సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం గ్రామ సచివాలయంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ఛాంపియన్ రైతుతో ముఖాముఖి నిర్వహించడంతో పాటు రైతులకు పీఎండీఎస్ కిట్లను పంపిణీ చేయనున్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పశు గ్రాసవిత్తనాలు,పశుగ్రాసాన్ని పంపిణీ చేయనున్నారు. అనంతరం సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ (ఎస్‌డబ్ల్యూపీసీ) షెడ్ ను పరిశీలిస్తారు.

వడ్డిపాలెంలో ఇంటింటా చెత్త సేకరణ, తడి-పొడి చెత్త వేరు చేసే విధానంపై గ్రామస్తులతో మాట్లాడుతారు . అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందుతున్న సేవలను పరిశీలిస్తారు.

వెలుగు-సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమై వారి కార్యకలాపాలను తెలుసుకుంటారు. చివరగా గ్రామ ప్రజలతో కలెక్టర్ నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు.

# కెనరా బ్యాంకు సమస్యలను పరిష్కారిస్తామని హామీ.

## -ఎట్టకేలకు స్పందించిన ఎల్ డిఎం అధికారులు.

కుందుర్పి జూలై 22, జనసముద్రం న్యూస్ :

మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో కెనరా బ్యాంక్ శాఖ నెల కొన్న సమస్యలును పరిష్కారానికి కృషి చేస్తామని బుధవారం యల్,డి,యం అధికారులు మారుతి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఆగ్రామ ప్రజలు అధికారులు పలు సమస్యలు దృష్టికి తెచ్చారు.

ఎట్టకేలకు యల్,డి,యం అధికారులు బ్యాంకు సమస్యలను పరిష్కారిస్తామని స్పందించారు. కుందుర్పిలో ఒకటే కెనరా బ్యాంకు శాఖ కలదు. ఈ బ్యాంకు ఖాతాలు అధికం కాగా ఖాతాదారులకు ఇబ్బంది ఉన్నందువలన ,తమకు అడిషనల్ బ్యాంకును ఏర్పాటు చేస్తామని, ఏటీఎం ప్రారంభంకు నోచుకొనేలా, బ్యాంకు అదనపు సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోంటామని అపిలేపల్లి గ్రామస్థులకు రైతులుకు భీమా పధకాలు పైన అపిలేపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఎల్డిఎం, మారుతి శ్రీనివాసులుకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా కెనరా బ్యాంక్ ఎటిఎం పనిచేయడం లేదని తెలిపారు. బ్యాంకులో ఒకే క్యాష్ కౌంటర్ ఉన్నందువలన ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సిబ్బంది కొరత పట్టి పిడిస్తుందని దింతో బ్యాంకు ఖాతా దారులు పనులు ఆలస్యం అవుతుంది అని ఎక కరువు పెట్టారని చెప్పారు. గతంలోనూ ఆర్,యం, జోనల్ అధికారులు, కుందుర్పి కెనరా బ్యాంకు సందర్శించి నప్పుడు ,విలేఖర్లు నిరుపయెగంగా నిలిచిన ఏటీఎం పునరుద్ధించాలని, బ్యాంకులో మరో క్యాష్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, బ్యాంకు ఒకే శాఖ ఉన్నందువల్ల ఖాతాదారులు తీవ్రెక్కట్లే ఎదుర్కొంటున్నారని, తద్వారా మరో బ్యాంకు ఏర్పాటు కై ఎన్ ఓసి ఇవ్వాలని అధికారులకు దృష్టికి విలేకరులు తీసుకెళ్ళారు . అప్పటిలో అధికారులు ఈసమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు తప్ప కార్యచరణలో హామిలును నెరవేర్చలేదని తెలుస్తుంది. ప్రస్తుతం కూడా యల్డీమ్ మారుతి శ్రీనివాస్ లు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలకు నోచుకుంటాయా లేదా వేచి చూడాలి మరిని ఆ గ్రామస్తులు బహిరంగంగా చర్చించుకోవడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోంది

## జోన్ -1నిర్ణయం పై కృతజ్ఞతలు తెలియ జేసిన మాజీ జి. సి. సి చైర్మన్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్. వి. వి. ప్రసాద్

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 22

పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్1లోనే కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. గిరిజన ప్రజల ఆకాంక్షలు, ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ తీసుకున్న ఈనిర్ణయానికి ముఖ్య మంత్రివర్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వ హయాంలో జిల్లాలు, జోన్ల విభజనలో తీసుకున్న నిర్ణయాల వల్ల గిరిజన ప్రాంత ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. అలాంటి పరిస్థితులను గుర్తించి, ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా అల్లూరి సీతారామరాజు జిల్లాను తిరిగి జోన్1లో కొనసాగించేలా నిర్ణయం తీసుకోవడం గిరిజన ప్రజల ప్రయోజనాలను కాపాడే చర్య. అదేవిధంగా, గిరిజనుల భవిష్యత్తుకు అత్యంత కీలకమైన జీవో నెం.3 అంశంపై కూడా ముఖ్యమంత్రివర్యులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు. ఈ సమస్యకు శాశ్వత, చట్టబద్ధమైన పరిష్కారం కనుగొనే ఉద్దేశంతో గిరిజన సంఘాలు, గిరిజన పెద్దలు, ప్రజాప్రతినిధులు, మేధావులు మరియు సంబంధిత వర్గాల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకునేందుకు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయడం ఆయన గిరిజనుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం.

జీవో నెం.3 అమలుకు ఎలాంటి చట్టపరమైన, రాజ్యాంగబద్ధమైన ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించాలి, గిరిజన యువతకు న్యాయం జరిగేలా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో ఎలాంటి ఆటంకాలు రాకుండా ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై గిరిజన సమాజం నుంచి నేరుగా సూచనలు, సలహాలు స్వీకరించేందుకు ముఖ్యమంత్రివర్యులు సానుకూలంగా స్పందించి సమావేశానికి ఆహ్వానించడం అభినందనీయం.

గిరిజన ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలనే ప్రభుత్వ వైఖరి ప్రజాస్వామ్యానికి అద్దం పడుతోంది. గిరిజనుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ అవకాశాలు మరియు అభివృద్ధి విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వారికి మేలు చేసే విధంగానే ఉంటుందనే పూర్తి విశ్వాసం ఉంది.

ఈ సందర్భంగా మరోసారి గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణ మరియు ప్రజల అభిప్రాయానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

# మాచర్ల: పంట బీమా నమోదు కోసం రైతులకు విజ్ఞప్తి



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జులై 22**

మండల వ్యవసాయ అధికారి, మాచర్ల తెలిపినట్లు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మరియు వాతావరణ ఆధారిత పంటల బీమా స్కీమ్‌లను పల్నాడు జిల్లా రైతులకు అమలు చేశారు. ఈ పథకాల్లో కొన్ని ప్రధాన విషయాలు ఈక్రింద పేర్కొన్నట్లు తెలియజేయబడింది. సీఎం ఎఫ్ బి వై కింద బీమా పథకాలు

కవరేజ్: మిరప, కంది, వరి

**టార్గెట్ ప్రీమియం చెల్లింపు మరియు పాలసీ అమౌంట్:**

మిరప: రూ.360 చెల్లిస్తే రూ.90,000 సమకాల సమీకరణ

కందులు: రూ.40 చెల్లిస్తే రూ.20,000

వరి: రూ.80 చెల్లిస్తే రూ.40,000

-. అవసరమైన డేట్స్:

మిరప, కందులు: చివరి తేదీ జూలై 31

వరి: చివరి తేదీ ఆగస్టు 15

వాతావరణ ఆధారిత పంటల బీమా (లైక్ పత్తి కవరేజ్)

కవరేంజ్: పత్తి పంట

ప్రీమియం/కవరేజ్: పత్తి కోసం రూ.1,900 చెల్లిస్తే రూ.38,000 బీమా

చివరి తేదీ: జూలై 31

దరఖాస్తుకు అవసరమైన పత్రాలు

పట్టాదారు పాస్ పుస్తకం

ఆధార్ కార్డు

బ్యాంక్ పాస్ బుక్

పంట నమోదు ధ్రువీకరణ పత్రం

కౌలువారి (కౌలు రైతుదారులకు) కౌలు రైతు కార్డు

ఎక్కడ మరియు ఎలా దరఖాస్తు చేయాలి

స్థానిక సేవా కేంద్రాల్లో (మీ దగ్గరలోని సేవా కేంద్రం) వెళ్లి పై పత్రాలు చూపించి బీమా నమోదు చేయించుకోవచ్చు.

బ్యాంక్‌లో క్రాప్ లోన్ తీసుకున్న రైతులు వారి బ్యాంక్ ద్వారా బీమా చేయించుకోగలరు.

రైతులు నేరుగా పిఎం ఎఫ్ బి వై అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా కూడా రిజిస్టర్ చేసుకోగలరు.

మండల వ్యవసాయ అధికారి కోరింపు

రైతుశ్రేణీయైన ప్రతి వాడు ఈ పథకాలను ఉపయోగించి తమ పంటలకు బీమా చేయించుకోవాలని కోరుతున్నాము.

చివరి తేదీలను దృష్టిలో పెట్టుకొని వెంటనే నమోదు చేయించేలా సందేశం.

మాచర్ల మండలం రైతులకు ఇది విధేయ సూచనగా ఉందని అధికారిగా తెలియజేసారు.

# దస్తావేజు లేఖరులపై కూటమి ప్రభుత్వం సవతి ప్రేమ



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.22.**

దస్తావేజు లేఖరులపై కూటమి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని కౌతవరం శాఖ దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘ నాయకులు ఆరోపించారు. రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటీకరణ చేయవద్దని ఒక పక్కన తాము ఆందోళన చేస్తుంటే...ప్రభుత్వం వారు మాత్రం తమతో సంబంధం లేకుండా బుధవారం రిజిస్ట్రేషన్లను చేయించటంపై ఆందోళన వ్యక్తం చేశారు.

తమ న్యాయమైన కోర్కెల కొరకు దస్తావేజు లేఖరులు, డిటిపి ఆపరేటర్స్, స్టాంపు వెండర్సు అంతా ఆందోళన చేస్తుంటే...మరొక పక్కన రిజిస్ట్రేషన్ చేయించే ప్రభుత్వ నియంతత్వ విధానాన్ని తప్పుబట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటీకరణ చేస్తూ జారీ చేసిన జీవో 396ను రద్దు చేయాలని కోరారు. దాని వలన దస్తావేజు లేఖరులు, డిటిపి ఆపరేటర్స్, స్టాంపు వెండర్సు వత్తిపై ఆధారపడి జీవనం సాగించే వారందరికి నష్టం కలుగుతుందన్నారు. ప్రజల ఆస్తుల భద్రతకు కూడా నష్టం వాటిల్లుతుందని వాపోయారు.

# అందరి సహకారంతో గుడివాడ అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- గుడివాడ 5,6,7 వార్డుల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజా దర్బార్....**

**- ప్రజల అర్జీలను స్వీకరించి సావధానంగా సమస్యలు విన్న ఎమ్మెల్యే రాము....**

**- అధికారులతో మాట్లాడి పలు సమస్యలను తక్షణమే పరిష్కరించిన ఎమ్మెల్యే...**

**- మూడు వార్డుల నుండి మొత్తం 146 అర్జీలు అందినట్లు మున్సిపల్ అధికారుల వెల్లడి....**

**- ప్రతి సమస్యను పిజిఆర్ఎస్ లో నమోదు చేసి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే**

**- పరిసరాల పరిశుభ్రతలో ప్రజలు సహకరించాలని పిలుపు....డ్రైనేజీల్లో చెత్త వేయవద్దని విజ్ఞప్తి.**

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జులై. 22.



అధికారులు, ప్రజల సహకారంతో గుడివాడ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రామ ఉద్ఘాటించారు. గుడివాడ అభివృద్ధిలో భాగంగా ప్రతి శనివారం "స్వచ్ఛ గుడివాడ" కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే రాము ప్రకటించారు.

గుడివాడ పట్టణంలోని 5,6,7వ వార్డుల పరిధిలో బుధవారం ఉదయం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు సచివాలయాల సముదాయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పిజిఆర్ఎస్ సమస్యల ఫిర్యాదు కార్యక్రమంలో మున్సిపల్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము, ప్రతి సమస్యను నమోదు చేసి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించారు. మొత్తం మూడు వార్డుల పరిధిలో 146 అర్జీలు అందినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. వచ్చిన ప్రతి అర్జీకి పిజిఆర్ఎస్ లో నమోదు చేసి ఫాలోఅప్ చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే రాము, ఇటీవల గుడివాడలో నిర్వహించిన సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసినందుకు ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు తనకు రెండు ముఖ్యమైన విషయాలు చెప్పారని పేర్కొన్నారు. "ముందు మన ఊరిని ప్రేమించాలని,ఊరిని ప్రేమిస్తే ప్రతి పనిని సంతోషంగా చేయగలుగుతాం" అని సీఎం సూచించారని తెలిపారు. అలాగే "మంచి ప్రాజెక్టులతో వస్తే గుడివాడ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాను" అని సీఎం హామీ ఇచ్చారని వెల్లడించారు.

సీఎం చంద్రబాబు మార్గంలోనే ముందుకు సాగుతూ, అధికారులు మరియు ప్రజల సహకారంతో గుడివాడను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యంగా గుడివాడ ప్రజలు చూపిన సంకల్పాన్ని, ఇక్కడ వచ్చిన సానుకూల మార్పును సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మెచ్చుకున్నారని ఎమ్మెల్యే గర్వంగా తెలిపారు.

అధికారుల చిత్తశుద్ధి, ప్రభుత్వం ఇస్తున్న సహకారం, ప్రజల భాగస్వామ్యం వల్లనే నేడు గుడివాడలో ప్రగతి కనిపిస్తుందని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత అభివృద్ధిని సాధించుకుందామని ఆకాంక్షించారు.

"మన ఇంటిని ఎంత బాధ్యతగా చూసుకుంటామో, మన వీధి కూడా మన బాధ్యతే" అని ప్రజలు భావించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత కోసం మున్సిపల్ సిబ్బంది చేస్తున్న కృషికి ప్రజలు సహకరించాలని కోరారు. ముఖ్యంగా డ్రైనేజీలలో చెత్త వేయవద్దని విజ్ఞప్తి చేశారు.

సీఎం చంద్రబాబు ఇచ్చిన పూర్తితో మరింత ఉత్సాహంతో తాను పని చేస్తానని, ప్రతి శనివారం ఒక వార్డులో స్వచ్ఛ గుడివాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు కూడా పాల్గొంటాయని తెలిపారు.

పిజిఆర్ఎస్ ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదు సీఎం స్థాయి వరకు పర్యవేక్షణలో ఉంటుందని, కాబట్టి ఈ వ్యవస్థను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము కోరారు. ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని భరోసా ఇచ్చారు.

ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, తాసిల్దారు ప్రసాద్,జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,గుడివాడ పట్టణ టీడీపీ అధ్యక్షుడు పంద్రాజు సాంబశివరావు, జనసేన పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చెకూరు జగన్మోహన్రావు, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు , సయ్యద్ జబీన్, దేవరపల్లి కోటి.....7వ వార్డు కూటమి నాయకులు తేనెల ఏడుకొండలు, మమ్ములేటి మంగరాజు, గురజాపు చిన్నారావు, ఓలేటి రమేష్, ఇది రమణ, పిడుగు శ్రీను, పునుగు మోహన మురళి, 5వ వార్డు నాయకులు శ్రీ వెంకటేశ్వరరావు, మూడుయడ్ల సూర్యనారాయణ, రెడ్డి షణ్ముఖ, సురేంద్ర, సురేష్, తిప్ప లక్ష్మి, భాగ్యలక్ష్మి, మాదాల సునీత, రోజా,

పాండురంగారావు, రామ్మూర్తి,6వ వార్డు నాయకులు విష్ణుమూర్తిల ద్వారక, విశ్వనాథం నాగేశ్వరరావు, ఫణీంద్ర నీలవేణి,బల్లారావు, కొండేటి ప్రసాద్, జే ఎస్ పి. వై. శ్రీనివాసరావు, గేదల కళ్యాణి, లోయ రాజా, నరసయ్య, నవీన్, హర్ష,నారాయణ, పి. రాజేశ్వరరావు, గీత, శ్రీనివాసరావు.... వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ కార్యదర్శులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.

# వై. ఎస్.అర్. పార్టీ కోసం ఎక్కడైనా, పని చేస్తా అది నా బాధ్యత

**- పల్లెటూర,పట్టణమా అనేది కాదు పార్టీ బలోపేతానికి కృషి చేస్తా**

**- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు పసుపు లేటి బాల రాజు**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 22**



పాడేరు అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి గిరిజన ప్రాంత వాసి గిరిజన టైగర్ పసుపు లేటి మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, మైదానమా?గిరిజన ప్రాంతమా?ఎక్కడైన నమ్మిన పార్టీ కోసం ఇచ్చిన బాధ్యత నిర్వహించడంలో నిర్లక్ష్యం చేసేది ఉండదు అని మనుసు లో మాట పత్రిక ద్వారా వెల్లడి కొన్ని రోజుల క్రితం వై. ఎస్. అర్. కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజు హాజరై జగన్ 2.0 సూపర్ యాప్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పసుపులేటి బాలరాజు మాట్లాడుతూ జగన్ 2.0 సూపర్ యాప్ ను పార్టీ అధిష్టానంతో ప్రతి కార్యకర్తను అనుసంధానించేలా రూపొందించడం జరిగిందని, ఇది కార్యకర్తల చేతిలో ఆయుధమని అన్నారు.

**గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి మాట్లాడుతూ**

పార్టీ సమాచారం మార్పిడి, సమస్యల పరిష్కారం, ఫిర్యాదులు, పార్టీ కార్యక్రమాలను ఒకే వేదికపైకి తెచ్చేలా యాప్ ను అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపారు. ప్రతి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకునేలా ప్రతి నాయకుడు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, వార్డు అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక ప్రశంసలు

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి , జూలై 22, 2026:**

+పట్టణంలోని స్థానిక నారాయణ స్కూల్‌కి చెందిన పదవ తరగతి విద్యార్థులు 202526 విద్యా సంవత్సరానికి జరుగిన పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో చక్కటి ఫలితాలు సాధించినందుకు స్థానిక మండల విద్యాధికారి కోటేశ్వరరావు బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. మండలం విద్యాధికారిణి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలో పాఠశాల ప్రతినిధులను అతను ఆత్మీయంగా స్వాగతించి, విజయానికి సన్మానం వెల్లడించారు.

ఈ సందర్భంగా ప్రసంగించగా, కోటేశ్వరరావు జిల్లా స్థాయిలో శ్రేష్ఠ మార్కులు సాధించడం ఎంత క్లిష్టమైన ప్రక్రియగా ఉందో వివరించారు. అయినప్పటికీ నారాయణ స్కూల్ విద్యార్థులు చూపిన రెజల్టు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని, విద్యారంగానికి ఇ నాటి విజయం భారీ ప్రేరణనిస్తుందని ఆయన పేర్కొన్నారు.





ఆయన స్కూల్ పాలకులకు, అధ్యాపక సిబ్బంధ్ కు, తల్లిదండ్రులకూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


విద్యాసంస్థ ప్రతినిధులు మరియు పార్టిసిపెంట్స్‌లో పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి ఏజీఎం జానకిరామిరెడ్డి, స్కూల్ ఇన్‌చార్జిలు ఆంజనేయులు, ఉదయలక్ష్మి, విజయాలత పాల్గొన్నారు. వేడుకలో ఉత్తీర్ణులందరూ సంతోషం వ్యక్తం చేసిన ముఖ్యంగా పి. సాహితి 593/600 మార్కులతోపట్టికలోమొదటిస్థానాన్ని సంపాదించగా, ఏ. మనీషా 591/600 మార్కులతో అత్యుత్తమ ఫలితాల్నిచ్చారు. వారి తల్లిదండ్రులు కూడా కార్యక్రమంలో హాజరయ్యారు.

కోటేశ్వరరావు అభిప్రాయం ప్రకారం, ఇటువంటి విజయాలు సాధించేందుకు పాఠశాల వ్యవస్థ, కఠిన పాఠ్య నిర్వాహణ, ఉపాధ్యాయుల శ్రద్ధ, కుటుంబ సపోర్ట్ కీలకమన్నారు. అతను గ్రామంలోని అన్ని పాఠశాలలకువిద్యప్రమాణాలు మెరుగుపరచడానికి, ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడానికి మరింత శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల అనురక్తి, సమన్వయం ఉండగానే ఇంకా బాగా ఫలితాలు సాధ్యమవుతాయని మండల విద్యాధికారి చెప్పారు.

# సాగునీరందక ఇంజిన్లపై సాగు...





**- ఎకరానికి వరినాట్లకు రూ.5వేల ఖర్చు...**

**- కూలి ధరల పెంపుతో రైతన్న బెంబేలు...**

**- అరకొర సాగునీటి విడుదలతో ఎండిపోతున్న నారుమళ్లు...**

**- ఎరువులు అందించటంలో ప్రభుత్వం విఫలం...**

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.22.**

కూటమి ప్రభుత్వ హయాంలో వ్యవసాయ సాగు వెనుకంజలో ఉంది. గుడ్లవల్లేరు మండలంలో దాదాపు 23వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. సాగునీరు సవ్యంగా అందటం లేదు. కేవలం కాల్వ పక్కనున్న పొలాలను మాత్రమే ఇంజిన్లపై రైతులు సాగు చేస్తున్నారు. కాల్వలకు దూరంగా లోపల ఉన్న పొలాలకు సంబంధించి వరినాట్లు పడటం లేదు. తొందరపడి వెదసాగు వేసిన రైతులు అవి ఎండిపోవటంతో లబోదిబోమంటున్నారు. ఈ అరకొర సాగునీటి విడుదలతో వరి నారుమళ్లు ఎండిపోతున్నా...పట్టించుకునేనాథుడేకరువయ్యాడు.

**3వేలకు 300ఎకరాల్లోనే ఊడ్చారు...**

మండలంలోని చినగొన్నూరు, వడ్లమన్నాడు, రెడ్డిపాలెం, ఉలవలపూడి, గాదేపూడి, వేమవరంలో



3వేల ఎకరాలు ఉంది. ఆ ఆయుకట్టులో పదో వంతు 300ఎకరాల్లో మాత్రమే ఊడ్చారు. అంతకు ముందు వేసిన వెదసాగు కూడా ఈ ప్రాంతాల్లో చచ్చిపోతుంది. ఇదిలా ఉంటే...సాగు తొలినాళ్ల నుంచి ఎరువుల సరఫరాలో కూటమి ప్రభుత్వం మీనమీషాలు లెక్కిస్తూ...వచ్చింది. యాప్‌ల ద్వారా ఎరువులను తీసుకోలేని రైతుల ఆకుమళ్ల సాగు నిలిచిపోయింది. తీరా ధైర్యం చేసి ఆకుమళ్లు వేసిన రైతుల పొలాల్లో సాగునీరందక నారు పూర్తిగా ఎండిపోయింది. అంతంత మాత్రంగా కొన్ని పొలాల్లో వరినాట్లు వేస్తున్నారు. గోరు చుట్టు మీద రోకటి పోటులా...ఒక్క ఎకరానికి వరినాట్లకు రూ.5వేల కూలీల ఖర్చవుతోంది. గతేడాది రూ.4వేలు మాత్రమే ఊడ్పులకు ఖర్చు ఉండేదని రైతులు చెబుతున్నారు. ఈ కూలి ధరల పెంపుతో రైతన్న బెంబేలెత్తుతున్నాడు.

**రైతన్నపై సీతకన్ను...**

త్రిపురనేని సురేష్‌బాబు, అంగలూరు మాజీ ఉప సర్పంచి



కూటమి ప్రభుత్వం రైతన్నపై సీతకన్ను వేసింది. సాగు తొలినాళ్లలో ఇవ్వవలసిన యూరియాను యాప్‌ల ప్రక్రియతో...మూడేసి రోజులు రైతులు ఎదురు చూసేలా చేశారు. సాగునీరు అయితే సవ్యంగా ఇవ్వలేదు. అరకొరగా ఇచ్చిన సాగునీటిని చేలకు పెట్టుకునేందుకు ప్రతి రైతు ఇంజిన్లతో తోడుకునేందుకు రాత్రింబవళ్లు నానా తంటాలు పడుతున్నారు.

**పదో వంతు సాగు...**

పెన్నేరు ప్రభాకరరావు, వడ్లమన్నాడు రైతు క్లబ్ కన్వీనర్

మా ప్రాంతంలో నూటికి పదో వంతు సాగు మాత్రమే జరుగుతుంది. నారుమళ్లు అన్నీ ఎండిపోయాయి. కేవలం కాలువ పక్కనున్న చేలల్లో మాత్రమే రైతులు ఇంజిన్లపై వ్యవసాయ సాగు చేస్తున్నారు.ప్రభుత్వానికిఎన్నిసార్లుమొరపెట్టుకున్నా..మా పొలాలకు సాగునీరు ఇవ్వటం లేదు. అందుకే రైతులే సాగునీటిని అడగటం మానేశారు.

RNI:APTEL/2021/16151

జనసముద్రం న్యూస్

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

Telugu Daily

जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్

విలేఖరులు కావలెను

జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..

www.janasamudram.com

www.epaper.janasamudram.com

సంప్రదించండి..9494184136

## దీదీజనసేన జిల్లా అధ్యక్షుడి రేసులో ముగ్గురు

## త్వరలోనే నియోజకవర్గాల ఇన్చార్జులు నియామకాలు







**నెల్లూరు, జులై 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
స్థానిక ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రభుత్వం ఈ మేరకు చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో జిల్లా జనసేనకు కార్యవర్గాలు ఏర్పాటు చేసేందుకు ఆ పార్టీ అధిష్టానం అడుగులు వేస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కావాలంటే జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి కమిటీలు ఉండాలని పార్టీ అధిష్టానం గుర్తించింది. దీంతో ఆ దిశగా చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో
ఇటీవల జిల్లా,నియోజకవర్గాల బాధ్యులను ఎంపిక చేసేందుకు నెల్లూరులో దరఖాస్తులు స్వీకరించారు. వివిధ హెదాల్లో పనిచేసేందుకు ఉత్సాహం చూపే వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్ర మానికి జనసేన నాయకులు, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పరిశీలకులుగా వ్యవహరించారు.

ముగ్గురు పేర్లు పరిశీలన

పార్టీ ఆవిర్భావం నుంచి జిల్లాలో ఒకసారి మాత్రమే కమిటీలు వేశారు. వారే వివిధ హెదాల్లో కొనసాగుతూ వస్తున్నారు. స్వయంప్రకటిత నాయకులు పార్టీని తమ సొంత అవసరాలకు వాడుకుని వివిధ అక్రమాలకు పాల్పడ్డారు. దాంతో పార్టీ అధిష్టానం పాత కమిటీలను పూర్తిగా రద్దు చేసింది. ఈ నేప థ్యంలో ఇటీవల జిల్లా అధ్యక్షుడి పదవికి వంద మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ముగ్గురు పేర్లను జిల్లా అధ్యక్షుడిగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఎన్నికల ముందు జనసేన పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్, ప్రస్తుతం నెల్లూరు కార్పొరేషన్లో కో ఆప్షన్ సభ్యుడిగా వ్యవహరిస్తున్న నూనె మల్లికా ర్జునయాదవ్ పేరు ప్రముఖంగా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. అదేవిధంగా పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన పార్టీలో ఉంటూ సేవలందిస్తున్న కోలా విజయలక్ష్మి పేరు కూడా పరిశీలన లో ఉన్నట్లు తెలిసింది. ఇటీవలే పార్టీ లో చేరిన చిట్టమూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

## ఓటరు జాబితా సవరణ వేగవంతం

**అన్నమయ్య జిల్లా ..,జనసముద్రం న్యూస్ , జూలై 22**
పుంగనూరు నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఈ నెల 24వ తేదీలోగా పూర్తిచేసేలా చర్యలు చేపట్టామని సహాయ ఎన్నికల నమోదు అధికారి తహసీల్దార్ రాము బుధవారం తెలిపారు. పుంగనూరు అర్బన్, పుంగనూరు రూరల్, చౌడేపల్లి, సదుం, సోమల, పులిచెర్ల, రొంపిచెర్ల మండలాల పరిధిలోని 265 పోలింగ్ కేంద్రాల్లో 265 మంది బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని తహసీల్దార్ రాము తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, మరణించిన, ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్ల వివరాల సవరణను రాజకీయ పార్టీల బూత్ స్థాయి ప్రతినిధులతో సమన్వయంగా చేపడుతున్నట్లు తహసీల్దార్ రాము తెలిపారు. గృహాల గుర్తింపు, డిజిటలీకరణ పనులు పూర్తయ్యాయని, ఇప్పటివరకు 2,15,298 మంది ఓటర్ల వివరాలు డిజిటలీకరణ చేయగా, మిగిలిన 25,188 మంది వివరాలను గడువులోగా పూర్తి చేస్తామని తహసీల్దార్ రాము అన్నారు పుంగనూరు నియోజకవర్గంలో మొత్తం 2,40,486 మంది ఓటర్లు ఉన్నట్లు తహసీల్దార్ రాము వెల్లడించారు.




## దేవరపల్లిలో కూటమి నాయకులతో


## ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు సుదీర్ఘ సమీక్ష.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 22 దేవరపల్లి.**
ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ప్రజాసేవే పరమావధిగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు నిరంతరం శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా దేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల కూటమి నాయకులతో ఆయన స్థానిక కరుటూరి ఫంక్షన్ హాల్‌లో ఒక సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు దాదాపు 10 గంటల పాటు ఎలాంటి విరామం లేకుండా ఈ సమావేశం కొనసాగడం విశేషం. ఇదివరలో నిర్వహించిన 'గ్రామదర్శిని 2.0' కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల నుండి ప్రజల ద్వారా వచ్చిన ప్రతి అభ్యర్థన, అభివృద్ధి ప్రతిపాదన మరియు సంక్షేమ అంశంపై ఎమ్మెల్యే సవివరంగా చర్చించారు. గ్రామాల వారీగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కార్యాచరణను రూపొందించి, నాయకులకు తగు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు మాట్లాడుతూ... ప్రతి గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందాలని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందాలని స్పష్టం చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రతి క్షణం వారి సంక్షేమం కోసమే పనిచేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. సమయాన్ని, శ్రమను ప్రజల కోసం అంకితం చేస్తూ ఎమ్మెల్యే సాగిస్తున్న ఈ ప్రజాబాట కార్యక్రమంపై మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కీసరలో మొబైల్ ఫోన్ల దొంగల ముఠా అరెస్ట్.. 60 ఫోన్లు స్వాధీనం






**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,**
**జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**
కీసర పోలీసులు మొబైల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు. నిందితుల నుండి 60 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కూరగాయల మార్కెట్లు, సంతలు,బస్ స్టాండ్లు వంటి రద్దీ ప్రాంతాల్లో అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని మొబైల్ ఫోన్లు చోరీ చేస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసును విజయవంతంగా చెదించిన పోలీసు బృందాన్ని ఉన్నతా ధికారులు అభినందించారు. ప్రజలు తమ విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని,అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

## యువతకు నేరుగా డ్రైవింగ్ లైసెన్సులు:

## చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ప్రత్యేక చర్యలు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 22**
నియోజకవర్గంలోని యువతకు ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా నేరుగా డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసేందుకు ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ వెల్లడించారు.
బుధవారం ఆయన నూజివీడు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి కృష్ణవేణితో సమావేశమై లైసెన్సుల జారీ, రోడ్డు భద్రతా నిబంధనలపై సుదీర్ఘంగా చర్చించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అర్హులని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా లెర్నర్ లైసెన్స్ (LLR) అందజేసేందుకు మండలాల వారీగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని ఎంవీఐని ఆదేశించారు. అలాగే, లైసెన్స్ కలిగి ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలు, రోడ్డు భద్రతపై యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించేందుకు వీలుగా నియోజకవర్గంలో అర్హులైన యువతీ యువకుల జాబితాలను సిద్ధం చేయాలని మండల విద్యాశాఖ అధికారులకు (MEOs) ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.

## పేరెంట్స్,టీచర్స్ మీటింగ్ ను విజయవంతం చేయండి..!

## జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూలై 22;**
ఈ నెల 24 అనగా శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాల నందు నిర్వహించే మెగా పేరెంట్స్,టీచర్స్ మీటింగ్ ను విజయవంతం చేయాలని శాసన సభ్యుల వారి కార్యాలయం బుధవారం ఓ ప్రకటనలో కోరింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని, తల్లిదండ్రులు, టీచర్లలతో ముఖాముఖి నిర్వహిస్తారని తెలిపింది. అలానే తల్లికి వందనం సెలబ్రేషన్ కార్యక్రమాలు జరుగుతాయని వివరించింది. అలానే పాఠశాల ప్రాంగణంలో మన బడి మన భవిష్యత్తు పథకం నిధులతో దాదాపు రూ. 1 కోటి 37 లక్షలతో నిర్మించిన 9 నూతన తరగతి గదులను ఎమ్మెల్యే జూలకంటి చేతుల మీదిగా ప్రారంభిస్తారని వెల్లడించింది. కావున తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై, జయప్రదం చేయాలని పేర్కొంది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram